పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 155 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 6-9-2026 పేజీలు 12 వెల 5/-

## సురేఖను కాపాడేందుకు చాలా ప్రయత్నించాం

### టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5: మీడియా టుడే**
తెలంగాణలో కొండా సురేఖ బర్తరఫ్ అంశం సంచలనం రేపిన విషయం తెలిసిందే. మంత్రివర్గం నుంచి సురేఖ తొలగింపు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని తెలిపారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు చెప్పారు. కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఏఐసీసీ నిర్ణయమని.. ఆమె విషయంలో హైకమాండ్ ఒప్పుకోలేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. ఇక, క్యాబినెట్ విస్తరణపై మాట్లాడిన మహేశ్.. ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్లే అని స్పష్టం చేశారు. ఢిల్లీలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జగలేదన్నారు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపైనే చర్చ జరిగినట్లు చెప్పుకొచ్చారు. క్యాబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టమన్నారు. 'నాకు మంత్రి పదవి అన్న ప్రచారంపై సమాచారం లేదు' అని వెల్లడించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారని టీపీసీసీ చీఫ్ అన్నారు. కుల సర్వే శాస్త్రీయంగా చేశామని తెలిపారు. రాబోయే వంద రోజులు దేశ వ్యాప్తంగా బీసీ హక్కుల గర్జన చేస్తామన్నారు. బీసీ హక్కుల కోసం జరిగే గర్జనను విజయవంతం చేయాలని మహేశ్ గౌడ్ పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయులకు సీఎం భరోసా

- ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి హామీ
- తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపు
- పీఆర్సీ, ఇంక్రిమెంట్లతో పాటు అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్న సీఎం
- నైపుణ్య ఆధారిత విద్యకు ప్రాధాన్యం
- పాలిటెక్నిక్ విద్యలో సంస్కరణలపై స్పష్టత



**కొడంగల్, సెప్టెంబర్ 5 మీడియా టుడే**
ఉపాధ్యాయులు మరో రెండేళ్లపాటు సహకరించి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్లతో పాటు వారి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం, రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం పేర్కొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్
- అసెంబ్లీలో విద్యార్థుల సమస్యలపై పోరాడతామన్న హరీశ్‌రావు

**సిద్దిపేట, సెప్టెంబర్ 5: మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద విద్యార్థులు, యువత చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం ఒక్క రూపాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా విడుదల చేయలేదని హరీశ్‌రావు ఆరోపించారు. గజ్వేల్‌లోని శ్రీకృప ఫార్మసీ కళాశాల విద్యార్థులకు ఫీజులు అందకపోవడంతో యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో పలువురు విద్యార్థులు ఉన్నత విద్యావకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏడాది సుమారు రూ.2 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద చెల్లించిందని గుర్తుచేశారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.20 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఖర్చు చేసి పేద విద్యార్థులను ఇంజినీర్లు, వైద్యులుగా తీర్చిదిద్దిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పెండింగ్‌లో పెట్టిన బకాయిలను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే చెల్లించిందని చెప్పారు. కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. ఫీజులు విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు మూతపడగా, సిద్దిపేటలోనే ఐదు డిగ్రీ కళాశాలలు కార్యకలాపాలు నిలిపివేశాయని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు కూడా అందించలేకపోయారని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్తున్నారని ఆరోపిస్తూ, విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని హరీశ్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఆచరణలో మాత్రం చాలా తక్కువ ఉద్యోగాలకే పరిమితమైందన్నారు. మహిళలకు, వృద్ధులకు, యువతకు ఇచ్చిన పలు హామీలు కూడా అమలు కాలేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత పక్షాన బీఆర్ఎస్ ఎప్పుడూ నిలబడుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, జీవో 97 రద్దు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు కేసులు నమోదు చేస్తే సహించబోమని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.



## జాతీయ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలతో ప్రధాని భేటీ

- 82 మంది జాతీయ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలతో ముచ్చటించిన ప్రధాని
- విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంపొందించడంపై చర్చ
- బాల్యాన్ని సంరక్షిస్తూ నాణ్యమైన విద్యపై దృష్టి
- ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించిన మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 మీడియా టుడే**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న 82 మంది ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల అంకితభావం, సృజనాత్మకత, నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల్లో జిజ్ఞాసను పెంపొందించడం, సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం ఇవ్వడం, నేర్చుకునే ప్రక్రియను మరింత ఆసక్తికరంగా మార్చడం వంటి అంశాలపై చర్చ జరిగింది. బాలల సహజమైన ప్రశ్నించే స్వభావాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ప్రధాని ప్రస్తావించారు. బాల్యాన్ని సంరక్షిస్తూ విద్యను అందించడం ఎంత ముఖ్యమో కూడా మోదీ వివరించారు. పిల్లల పై అనవసర ఒత్తిడి లేకుండా వారి సామర్థ్యాలను వెలికితీసే విధంగా బోధనా పద్ధతులు ఉండాలని సూచించారు. విద్యార్థుల మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసంపై కూడా దృష్టి సారించాలని అన్నారు.

దేశవ్యాప్తంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రదానం చేయడం గర్వకారణమని ప్రధాని పేర్కొన్నారు. పాఠ్యాంశాల బోధనతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతలను విద్యార్థుల్లో పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కొనియాడారు. నూతన విద్యా విధానం అమలులో ఉపాధ్యాయుల పాత్ర మరింత కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు.

## 30శాతం కమీషన్ సర్కార్ ఇది

- కాంగ్రెస్‌పై రాంచందర్‌రావు ధ్వజం
- 22ఏపై హైకోర్టు జడ్జితో విచారణకు డిమాండ్
- నిషేధిత జాబితాలో కోటి ఎకరాలు: ఏలేటి
- సోనియా, రాహుల్‌కు రాష్ట్రం నుంచి నెలకు 400 కోట్లు: ఈటల రాజేందర్



**హైదరాబాద్, సెప్టెంబరు 5: మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వం... '30 శాతం కమీషన్ సర్కార్' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో 15 శాతం కమీషన్లతో నిషేధిత జాబితా(22ఏ)లోని భూములను తొలగిస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో 30 శాతం వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

ప్రైవేట్ పట్టా భూములను నిషేధిత జాబితాలో పెట్టడం వెనక ప్రభుత్వ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 22ఏ ద్వారా రైతుల భూములను అక్రమంగా నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ శనివారం ధర్నా చౌక్ వద్ద బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నాయకత్వంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ 22ఏ అక్రమాలపై హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేడు ప్రజాపీడనగా మారిందని కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఉద్యోగులపై వరాలు..

- డీఏలు, సరెండర్ లీవ్‌లకు సర్కారు ఓకే
- ఉద్యోగులపై వరాలు.. 2 డీఏలు, సరెండర్ లీవ్‌లకు సర్కారు ఓకే
- 1 నుంచి డీఏల చెల్లింపునకు సీఎం గ్రీన్‌సిగ్నల్
- పీఆర్సీకి కమిషనర్ నియామకానికి నిర్ణయం
- సంక్రాంతికి సరెండర్ లీవ్ జమ... పోలీసులకు మరొకటి అదనం
- నాడు రద్దుచేసిన అదనపు క్వాంటమ్ పెన్షన్ పునరుద్ధరణ
- ఈ నిర్ణయాలతో ఏటా అదనంగా రూ.2,880 కోట్ల ఖర్చు
- 12వ పీఆర్సీకి కమిషనర్ నియామకానికి అంగీకారం
- వచ్చే నెల 1వ తేదీ నుంచి చెల్లింపు.



**అమరావతి, సెప్టెంబరు 5 మీడియా టుడే**
12వ పీఆర్సీకి కమిషనర్ నియామకానికి కూటమి సర్కారు సమ్మతించింది. రెండు డీఏల విడుదలకు, సంక్రాంతికి సరెండర్ లీవ్‌లను ఉద్యోగుల ఖాతాల్లో వేసేందుకు అంగీకరించింది. వైసీపీ హయాంలో రద్దు చేసిన పెన్షనర్ల అదనపు క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను పునరుద్ధరించింది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని 11 ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశమైన చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులకు అనుకూలంగా మరికొన్ని నిర్ణయాలు కూడా ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాల వల్ల సంవత్సరానికి ప్రభుత్వానికి అదనంగా రూ.2,880 కోట్లు ఖర్చవుతాయి. ప్రభుత్వ సానుకూల వైఖరి పట్ల ఉద్యోగుల సమస్యలపై ఆందోళన చేసిన రెండు సంఘాలతో సహా మొత్తం 11 సంఘాలూ ముక్తకంఠంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి.

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై సమావేశంలో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి సీఎం వివరించారు. రాష్ట్ర ఆదాయ – వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందుంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో అంతర్భాగ మని, ప్రభుత్వం వారికి ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. "ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పుడల్లా ఉద్యోగుల సమస్యలన్నీ పూర్తిగా పరిష్కరిస్తాం. ఇప్పటికే పెండింగ్ బకాయిలు రూ.30,000 కోట్లు చెల్లించాం. మిగిలిన బకాయిలను కూడా వెసులుబాటు చూసుకుని చెల్లిస్తాం. ఈ విషయంలో ఉద్యోగుల ను అధైర్యపడొద్దని చెప్పండి" అని సంఘ నాయకులకు సీఎం తెలిపారు. 2014లో విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశామని గుర్తుచేశారు. "రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పోరాడిందే ఉద్యోగులు. వారిని గౌరవించాలన్న ఉద్దేశంతోనే 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ల తరపున పనిచేస్తారు. కానీ, తాను రాష్ట్రం కోసం, ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే"నని సీఎం స్పష్టం చేశారు.

# కొడంగల్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో
# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**"మీ చేతిలోనే కలం ఉంది. మీ చేతిలోనే బలం ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 05:** రెండు సంవత్సరాలపాటు సహకరించి వెసులుబాటు కల్పిస్తే పీఆర్సీ, ఇంక్రిమెంట్ల వంటి ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నిరుపేదల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టిన ఈ దశలో తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక దిక్సూచిలా నిలబెట్టడానికి ఉపాధ్యాయులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కొడంగల్ లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ,మంత్రి దామోదర్ సిల్లరపు, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.భారతదేశ మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఆర్థిక వెసులుబాటును బట్టి ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం. మిగతా శాఖలతో పోల్చితే విద్యా శాఖ ఆదర్శంగా నిలబడాలి. పిల్లల భవిష్యత్తుకు మార్గదర్శకులు మీరే. రెండేండ్లు సమయం ఇవ్వండి. రాష్ట్రంలోని ప్రతి ఉపాధ్యాయుడికి విజ్ఞప్తి చేస్తున్నా. రెండేండ్లలో సమస్యలన్నింటినీ సామరస్యంగా మీరు అడక్కుండానే పరిష్కరించే బాధ్యత నాది" అని స్పష్టం చేశారు."తెలంగాణ విద్యా వ్యవస్థను భారతదేశానికి ఒక రోల్ మాడల్‌గా నిలబెడుదాం. అందుకు కథానాయకులు ఉపాధ్యాయులే.అందుకు ఉపాధ్యాయులంతా పునరంకితం కావాలి. ఇంట్లో సొంత పిల్లలను ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారో మీ వద్ద చదువుకుంటున్న విద్యార్థుల విషయంలోనూ అంతే శ్రద్ధ పెట్టాలి. ఉపాధ్యాయులపై నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది.ప్రభుత్వ సర్వీసులో మీరు 30 ఏళ్లకు పైగా సేవలందిస్తారు. రాజకీయ నాయకులం ప్రతి ఐదేళ్లకు ఒకసారి మీముందుకొచ్చి పరీక్షలు రాయాల్సిందే. నేను చెప్పిన ప్రకారం చేయకుండా ఉంటే.. నిర్ణయం తీసుకోవలసింది మీరే. అందుకు మార్కులు వేయాల్సింది మీరే. మీ చేతిలోనే కలం ఉంది. మీ చేతిలోనే బలం ఉంది" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. "ఉపాధ్యాయులే వీధుల్లోకి వస్తే ప్రభుత్వానికి, రాష్ట్రానికి శుభ సూచకం కాదు. మిగతా శాఖలు వేరు. పిల్లల భవిష్యత్తుకు నిర్దేశకులు మీరు. మీరే ధర్నాలు చేస్తానంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ముఖ్యమంత్రిగా విజ్ఞప్తి చేస్తున్నా. రెండేళ్లు సమయం ఇవ్వండి.ఉపాధ్యాయులు, లెక్చరర్లకు అణాపైసా కష్టం రానివ్వను. పీఆర్సీ, ఇంక్రిమెంట్‌లతో పాటు మిగతా సమస్యలు వేటిలోనూ చిన్న కష్టం రానివ్వను. సలహాదారు కేశవరావుతో కూర్చొని మాట్లాడండి. నన్ను విశ్వసించి సహకరించండి" అని విజ్ఞప్తి చేశారు."గత ప్రభుత్వంలో పదేండ్ల పాటు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారు. విధ్వంసం చేశారు. విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే శక్తి ఉపాధ్యాయులపైనే ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేల అడ్మిషన్లు పెరిగాయంటే ఆ గొప్పతనం ఉపాధ్యాయులదే.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి వివాదం లేకుండా బదిలీల ప్రక్రియ పూర్తి చేశాం. జీవో 317 కింద తలెత్తిన సమస్యలను పరిష్కరించాం. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించాం. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే కాదు ఉత్తమ విధానాలను అధ్యయనం చేయడానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపించాం.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా కమిషన్ నియమించి ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురావడానికి ప్రయత్నం చేసింది. ఉపాధ్యాయుల ఆలోచనలను పరిగణలోకి తీసుకుని సాంకేతిక నైపుణ్యంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ విధానంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలి. మనమంతా లక్షలాది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉన్నాం. అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. సహకరించండి. నిస్సందేహంగా ఈ ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరిస్తుంది" స్పష్టంగా చెప్పారు."జాతీయ విద్యా విధానంతో విద్యా రంగంలో ఎన్నో మార్పులొస్తున్నాయి. మనం కూడా విధానాలు మార్చుకోవాలి. నిరుపేద పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆశిస్తున్నారు. కాలం తీరిపోయిన విద్యా విధానంతోనే వెళదామా. అప్ డేటెడ్ విద్యా విధానాన్ని అందిపుచ్చుకుందామా?పాలిటెక్నిక్ కాలేజీలు టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఉంది. ప్రపంచంలోనే అత్యుత్తమ నాలెడ్జ్ సెంటర్లుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పాలిటెక్నిక్ విద్యను స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తేస్తే, ప్రైవేటీకరణ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం వల్ల ఈరోజు ఫలితాలను చూస్తున్నాం. పాలిటెక్నిక్‌లో రెండేళ్లు థియరీ, మూడో సంవత్సరం కార్పొరేట్ సంస్థల్లో ఇంటర్న్‌గా పనిచేసే విధానం తీసుకొస్తున్నాం. ఇంటర్న్‌గా ఉన్నప్పుడు కార్పొరేట్ కంపెనీలు రూ. 9 వేల వరకు స్టయిఫండ్ కూడా ఇస్తాయి.పాలిటెక్నిక్ ఇప్పటివరకు డిప్లమాలే జారీ చేస్తున్నాయి. విదేశాల్లో మాస్టర్స్ చదువుకోవడానికి వీలుగా డిగ్రీ పట్టాను అందించే విధంగా మార్పులు చేశాం. పాలిటెక్నిక్ పూర్తి చేస్తే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరడానికి అవకాశం కోల్పోతామన్న తప్పుడు ప్రచారంపై విద్యార్థులు మోసపోవద్దు. నిస్సందేహంగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరడానికి వీలుంది. అందులో ఎలాంటి మార్పు ఉండదు.అలాగే లెక్చరర్లకు సర్వీసు నిబంధనల విషయంలోనూ ఎలాంటి ధోకా ఉండదు. సర్వీస్ రూల్స్ వేరు, విద్య విధానం వేరు. ఈ విషయంలో ఇంకా అనుమానాలు ఉంటే సలహాదారు కేశవరావు గారితో కూర్చొని మాట్లాడండి. ప్రభుత్వం తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయి. జీతభత్యాలు, పీఆర్సీ, ఇంక్రిమెంట్లు నష్టం కలగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వానిది" అని విస్పష్టం చేశారు."మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానంలో స్కిల్స్ నేర్పించడానికి ప్రాధాన్యతనిస్తున్నాం. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం జోడించి ఏటీసీలు మార్చాం. కార్పొరేట్ కంపెనీల సమన్వయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధానాలను ప్రారంభించాం.నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్య (నాలెడ్జ్ అండ్ కమ్యునికేషన్) ను అందించి 12వ తరగతి తర్వాత నైపుణ్యంలో శిక్షణ ఇప్పించాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ప్రపంచంలో రాణించగలరు. ఇంజనీరింగ్ పట్టా ఉన్న వారికన్నా నైపుణ్యం ఉన్నవారికి అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి" అని వివరించారు."ప్రపంచ వ్యాప్తంగా ఫోకస్ మారింది. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా లాంటి దేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉంది. స్కిల్స్ తర్వాత ఇన్నొవేషన్ అండ్ ఎంప్లాయిమెంట్ వైపు దృష్టి సారించాలి. యూనికార్న్‌గా నిలబడాలి. ఏరోస్పేస్ రంగంలో స్టార్టప్ కంపెనీ స్కైరూట్ ఈనాడు ఎలాన్ మస్క్ కంపెనీతో పోటీ పడుతోంది. ఇన్నొవేషన్‌పై ఫోకస్ పెట్టాలి.ఇలాంటి వాటిల్లో ప్రభుత్వం అండగా ఉంటుంది. వాటన్నింటికీ వారధి, సారథులు ఉపాధ్యాయులే. రెండేళ్లు ఫోకస్డ్‌గా పనిచేయండి. ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకోండి. విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిద్దాం" అని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు."పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు. విద్యా రంగంలో జాతీయ సగటులో 28 స్థానంలో ఉన్న తెలంగాణ 17వ స్థానానికి ఎదగడం ఉపాధ్యాయుల వల్లే సాధ్యమైంది. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో 80 వేలకు పైగా విద్యార్థులు అధికంగా అడ్మిషన్లు తీసుకున్నారంటే ఆ విజయానికి టీచర్లే కారణం.30–35 ఏళ్లు కష్టపడి ప్రజలకు సేవలు అందించి రిటైరైన తర్వాత బెనిఫిట్స్ ఇవ్వకపోగా పదవీ విరమణ వయస్సును 58 నుంచి 61 చేయడం వల్ల 2025 నుంచి రిటైర్మెంట్లు మొదలయ్యాయి. గత ప్రభుత్వం దాదాపు 8 వేల కోట్ల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో పెడితే, ఎక్కడెక్కడ అవకాశం ఉందో అక్కడ నిధులను కూడదీసి వంద రోజుల్లో రూ. 6 వేల కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం చెల్లించాం" అని గుర్తుచేశారు.

# పెద్ది విగ్రహం అంటే ఎందుకింత భయం

**విగ్రహం పెడితే కాంగ్రెస్ నాయకులకు ఎందుకింత వణుకు**

**గద్దె కూల్చినా ఉద్యమం ఆగదు.. విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం'**

**పెద్ది విగ్రహాన్ని అడ్డుకోవడంపై ఎర్రబెల్లి ఫైర్.**




**ఖానాపూర్ మండలం, సెప్టెంబరు 05,మీడియా టుడే .** వరంగల్ జిల్లా నర్సంపేటలో ఒక్కసారిగా ఎమ్మెల్యేగా గెలిచి.. నియోజకవర్గాన్ని నలుమూలలా అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అశోక్‌నగర్‌లో పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కోసం ఏర్పాటు చేసిన గద్దెను కూల్చివేసిన ప్రాంతాన్ని శనివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ..పెద్ది సుదర్శన్‌రెడ్డి కేవలం ఒక మాజీ ఎమ్మెల్యే మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వరంగల్ జిల్లా నుంచి కీలకంగా పోరాడిన ఉద్యమ నాయకుడని పేర్కొన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజలను ఏకం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ యోధుడిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

**అభివృద్ధికి గుర్తుగా విగ్రహం**

పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నర్సంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎర్రబెల్లి గుర్తుచేశారు. నర్సంపేటలో 500 పడకల ఆసుపత్రి, మెడికల్ కళాశాల, డయాలసిస్ కేంద్రం, వైద్య పరీక్షల కోసం టీ–హబ్ వంటి వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన కృషి ఉందన్నారు.పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేసిన నాయకుడి సేవలకు గుర్తుగా ప్రజలు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలనుకుంటే అడ్డుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ృపెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ప్రజల కళ్లముందే ఉన్నాయి. ఆయన విగ్రహాన్ని అడ్డుకున్నంత మాత్రాన ఆ జ్ఞాపకాలను చెరిపేయలేరు' అని అన్నారు.

**మిగతా విగ్రహాలకు లేని అభ్యంతరం ఎందుకు?**

నర్సంపేటలో ఇప్పటికే అనేక మంది నాయకుల విగ్రహాలు ఉన్నాయని, వాటికి లేని అభ్యంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహానికే ఎందుకని ఎర్రబెల్లి ప్రశ్నించారు. ప్రజలు, అభిమానులు ఏర్పాటు చేసుకుంటున్న విగ్రహానికి అభ్యంతరం చెప్పడం వెనుక కారణమేంటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ృపెద్ది సుదర్శన్‌రెడ్డి బొమ్మ చూస్తే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు వణుకు పుడుతోంది? ఆయన విగ్రహాన్ని చూస్తే ఎందుకు భయం? ఆయన చేసిన అభివృద్ధి, తెలంగాణ కోసం చేసిన పోరాటమే అందుకు కారణమా?' అంటూ ఎర్రబెల్లి తీవ్రస్థాయిలో ప్రశ్నించారు.

**గద్దె కూల్చినా పోరాటం ఆగదు**

అశోక్‌నగర్‌లో విగ్రహం కోసం ఏర్పాటు చేసిన గద్దెను అర్ధరాత్రి ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఎర్రబెల్లి మండిపడ్డారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసి గద్దెను కూల్చివేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనుక కాంగ్రెస్ నాయకుల రాజకీయ కక్ష ఉందని విమర్శించారు.ృఇది కేవలం ఒక విగ్రహం కోసం చేస్తున్న పోరాటం కాదు.. తెలంగాణ ఉద్యమ యోధుడి గౌరవం కోసం చేస్తున్న పోరాటం' అని స్పష్టం చేశారు.ఎన్ని ఆటంకాలు సృష్టించినా పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని ఎర్రబెల్లి ప్రకటించారు. విగ్రహం ఏర్పాటు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి పల్లెలో పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

**తెలంగాణ అంటే పెద్ది.. పెద్ది అంటే తెలంగాణ ఉద్యమం'**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు ప్రత్యేకంగా నిలుస్తుందని ఎర్రబెల్లి అన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజలను ఏకం చేసి ఉద్యమాన్ని బలోపేతం చేసిన ఆయనను కనీసం తెలంగాణ ఉద్యమ యోధుడిగా గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ృతెలంగాణ కోసం పోరాడిన నాయకుడి విగ్రహాన్ని అడ్డుకోవడం కాదు.. ఆయన ఉద్యమ చరిత్రను గౌరవించాలి' అని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గోకుల్ నగర్ శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ఉత్సవాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.ఆలయంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ధర్మం, సత్యం, నీతి, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి TGCHE ప్రచురించిన తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (జేజిజు), సంపుటి 2, సంచిక 1ను గవర్నర్ విడుదల చేశారు.



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 05:** విశ్వవిద్యాలయాలు విద్యా నైపుణ్యం, పరిశోధన మరియు ఆవిష్కరణలను బలోపేతం చేస్తూనే, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పోకడలు, సాంకేతిక పురోగతులు మరియు మారుతున్న నైపుణ్య అవసరాలకు అనుగుణంగా నిరంతరం సంస్కరించుకోవాలని, తమను తాము మలచుకోవాలని తెలంగాణ గౌరవ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు."ఇరవై ఒకటవ శతాబ్దంలో విశ్వవిద్యాలయాలు: పునరుద్ధరణ, సంస్కరణలు మరియు మార్గసూచికలు" అనే ఇతివృత్తంతో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి టీజీసీహెచ్ఈ (ఏ+జంజు) ప్రచురించిన తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (జేజిజు), సంపుటి 2, సంచిక 1ను గవర్నర్ విడుదల చేశారు.భారతదేశ జనాభా లాభాన్ని (డెమోగ్రాఫిక్ డివిడెండ్) ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పరిశోధన, ఆవిష్కరణలు మరియు జ్ఞాన సృష్టికి విశ్వవిద్యాలయాలు మరిన్ని అవకాశాలను కల్పించాలని, వేగంగా మారుతున్న ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలతో యువతను సన్నద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణలో పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తూ, విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తున్నందుకు టీజీసీహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మరియు ఆయన బృందాన్ని గవర్నర్ అభినందించారు.

## మాచారం గ్రామంలో ఎమ్మెల్యే మార్నింగ్ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మార్నింగ్ వాక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో స్థానిక సమస్యలపై గ్రామ సమస్యలు ఏ విధంగా ఉన్నాయని గ్రామ ప్రజలను తెలుసుకొని నీటి సదుపాయం మరియు డ్రైనేజ్ వ్యవస్థ స్థానిక సమస్యలపై అడిగి తెలుసుకుని గ్రామంలో ఏ సమస్య ఉన్న స్థానిక సర్పంచ్ మరియు అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు..

## గ్రామ మహిళ సమైక్య భవనం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో గ్రామ మహిళ సమైక్య భవన నిర్మాణానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి ఈ భవన నిర్మాణాలు రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేయడం జరిగిందని,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మరియు కుటీర పరిశ్రమలు ఆహార శుద్ధి వంటి యూనిట్లను ఉపాధి కార్యక్రమాలను మహిళలకు కేటాయించడం జరిగిందని,తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో మహిళా సాధికారిక వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రజాపాలనలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఆధార్ కార్డుతో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పించడం జరిగిందని ప్రజాపాలన ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పన రూపంలో పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సులు, కుట్టుమిషన్ల రూపంలో మహిళలు తన స్వశక్తితో ఎదగాలని మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వివిధ శాఖ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, సెప్టెంబర్ 6, 2026

# ప్రజా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ విజయాన్ని చాటే మహా బైక్ ర్యాలీ

**ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోంది**

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల విజయాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 6న భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నాం. అని టిపి వేసేసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సెప్టెంబర్ 6, ఆదివారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ ? అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకుఈ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గం ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా ప్రభుత్వ అభివృద్ధి -- సంక్షేమానికి మన బలాన్ని చాటుదామన్నారు. అభివృద్ధి మన లక్ష్యం అని, సంక్షేమం మన బాధ్యతని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలే బలమన్నారు. అచ్చంపేట ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయండి

**విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలి**

**-- ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్**



**నారాయణఖేడ్, సెప్టెంబర్ 5:** విద్యా హక్కు చట్టం అవగాహన సదస్సును జయప్రదం చేయాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర నాయకులు డా. డి. ఓంప్రకాష్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.ఏ. ఖైసర్ పిలుపునిచ్చారు. విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 6వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన్‌లో మధ్యాహ్నం 1 గంటకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. విద్య ప్రతి బాలుడి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కు సమర్థవంతంగా అమలయ్యేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్యా హక్కు చట్టం అమలు తీరు, పాఠశాలల్లో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ప్రభుత్వ బాధ్యత తదితర అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఐఎన్‌హెచ్‌ఆర్‌పీసీ చైర్మన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నవోదయ సిద్ధార్థతో పాటు పలువురు ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, మానవ హక్కుల ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించనున్నట్లు వెల్లడించారు. విద్యా హక్కు చట్టంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సదస్సుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):** గురుపూజ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటనియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట పట్టణంలో సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఉత్తమ సేవలు అంది స్తున్నఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తూ, విద్యార్థుల్లో విజ్ఞానం, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించేందుకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, అచ్చంపేట డివిజన్ సబ్ కలెక్టర్ తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంఈవోలు , ప్రిన్సిపాల్ లు, జిహెచ్ఎం, ప్రత్యేక అధికారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాలియా ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం వేడుకలు



**హాలియా టౌన్, నల్లగొండ జిల్లా మీడియా టుడే నల్గొండ బ్యూరో** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ప్రాథమిక పాఠశాలలో శనివారం గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు,విద్యార్థులు అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్రను అతిథులు కొనియాడారు. సమాజ వికాసానికి,భావి భారత పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్స్ బొంగరాల యేసు రాజు, చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారు నకిరేకాంటి సైదులు,మజహార్ మొయినుద్దీన్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య మరియు ఇతర ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**ప్రత్యేక ప్రచార దినాల్లో ఓటరు జాబితా సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి**



**ములుగు జిల్లా తాడ్వాయి గోవిందరావుపే మండలాలు సెప్టెంబర్05(మీడియా టుడే)**

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి కోరారు. శనివారం ప్రత్యేక ప్రచార దినం సందర్భంగా గోవిందరావుపేట మండలంలోని గోవిందరావుపేట, చల్వాయి, తాడ్వాయి మండలంలోని తాడ్వాయి, కాటాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో కృష్ణవేణి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాలు, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణలకు సంబంధించిన దరఖాస్తులు, అభ్యంతరాలను నిర్ణీత నమూనా పత్రాల్లో స్వీకరించాలని ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్కరూ ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోకుండా బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సెప్టెంబర్ 6, 12, 13 తేదీల్లో కూడా ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో బూత్ స్థాయి అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు సహకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిర్ణీత గడువులో దరఖాస్తులు, అభ్యంతరాలను సమర్పించాలని కోరారు. నూతన ఓటరు నమోదుకు నమూనా--6, ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించేందుకు నమూనా--7, వివరాల సవరణకు నమూనా--8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతీ యువకులు నిర్ణీత ప్రకటన పత్రంతోపాటు నమూనా--6ను సమీపంలోని బూత్ స్థాయి అధికారికి సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో తప్పులులేని సమగ్ర ఓటర్ల జాబితా రూపుదిద్దుకుం టుందని, తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని ఆర్డీవో కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసీల్దార్ సృజన్ కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ నితీష్, తాడ్వాయి సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, బూత్ స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా మీడియా టుడే నల్గొండ బ్యూరో**

త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ కాలనీ నందు ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని,విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు ,క్రమశిక్షణను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలు కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తూ ఉపాధ్యాయుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తించి గౌరవించాలన్నారు. అనంతరం పాధ్యాయులను నాయకులు శాలువాలతో సత్కరించారు.



# ఫారం పాండ్ (వర్షపు నీరు నిలువ) పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 05** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో బద్దం జోష్ణరెడ్డి వ్యవసాయ భూమిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీ+చీ=జు+యా) ద్వారా చేపట్టిన ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ (వర్షపు నీరు



నిలువ) నిర్మాణ పనుల పురోగతి, పనుల నాణ్యత, కూలీలకు కల్పిస్తున్న ఉపాధి తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల్లో పాల్గొంటున్న కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, పనికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫారం పాండ్ నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భ జలాల అభివృద్ధికి, వ్యవసాయానికి నీటి లభ్యత పెంపునకు ఇది ఎంతగానో ఉపయోగపడు తుందని అధికారులు తెలిపారు. చేపట్టిన పనుల పురోగతి, నాణ్యత పట్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో పరశు రాములు గారు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ విక్రమ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా సహాయ కార్యదర్శిత్రిపురం సుధాకర్ రెడ్డి**

**గరిడేపల్లి: సెప్టెంబర్ 5: మీడియా టుడే:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన ప్రచార గోడ పోస్టర్లను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్‌లో జరిగే ఈ నాలుగో రాష్ట్ర మహాసభలు కార్మికవర్గానికి ఎంతో ప్రత్యేకమైనవని పేర్కొన్నారు. గరిడేపల్లి మండలం నుంచి కార్మికులు, వివిధ కార్మిక సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు.?కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులు, కార్పొరేట్ యజమానుల ఆస్తులను పెంచేందుకు కుట్రలు చేస్తోందని, లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని ఆయన విమర్శించారు. కార్మికులు 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి వేసి కార్మిక హక్కులను కాలరాస్తోందని దుయ్యబట్టారు.?ఈ నేపథ్యంలో కార్మికులందరూ అప్రమత్తమై తమ హక్కుల పరిరక్షణ కోసం కద తొక్కాలని కోరారు. రాబోయే మహాసభల్లో సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ పోరాటాల కోసం కీలక తీర్మానాలు చేయనున్నట్లు వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గరిడేపల్లి మండల నాయకులు బండ్ల ఆనందరావు, గుగులోత్ రవి నాయక్, గుర్రం రమేష్, మచ్చ సుగుణ, సుబ్బయ్య, ఆంజనేయులు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.




# బాకీ కార్డులతో కాంగ్రెస్‌ను నిలదీసిన బీఆర్ఎస్

**గరిడేపల్లిలో బాకీ కార్డుల పంపిణీ -ఆరు గ్యారంటీలు, 420 హామీలపై ప్రజల్లోకి బీఆర్ఎస్ పోరుబాట**

**-- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి**



**గరిడేపల్లి: సెప్టెంబర్ 5: మీడియా టుడే:** హామీలు అబద్దాలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన వెయ్యి రోజుల పాలన విఫలమైందని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంక రెడ్డి అన్నారు మండల కేంద్రమైన గరిడేపల్లి లో శనివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి బాకీ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో అమలు కాని హామీలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు .ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, అమలు కాని హామీలను గుర్తు చేస్తూ గ్రామగ్రామాన బాకీ కార్డులను పంపిణీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయనున్నట్లు ఆయన తెలిపారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు పరిస్థితిపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన కోరారు. నేటి నుంచి గ్రామగ్రామాన బాకీ కార్డుల పంపిణీతో పాటు ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రైతుల సమస్యలు, వ్యవసాయానికి సాగునీరు, సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సాగర్ ఆయకట్టుకు సాగునీరును యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, పెండెం వీరయ్య గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయ్య గౌడ్, రాజమల్లు, నగేష్, వేణు, వెంకటేష్, లింగయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై దామరకుంటలో బీఆర్ఎస్ వినూత్న నిరసన

**ఇంటింటికీ 'ప్రభుత్వ బాకీ కార్డుల పంపిణీ - కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏవీ ప్రజలకు సమాధానం చెప్పాలి**

**అధికారంలో ఉండి ధర్నాలు చేయడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనం - మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్, ధ్వజం**



**మర్కుక్ సెప్టెంబర్ 05 మీడియా టూ డే**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం దామరకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ పథకాలు హామీల వివరాలతో కూడిన కార్డులను గ్రామంలోని ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1000 రోజులు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలను మోసపూరిత మాటలతో నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేడు ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తమ ప్రభుత్వం అధికారంలో ఉండగానే ధర్నాలు రాస్తారోకోలు చేస్తుండడం హాస్యాస్పదంగా సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు. అధికార పార్టీలో ఉన్న నర్సారెడ్డికి నిజంగా దమ్ముంటే ప్రభుత్వంతో మాట్లాడి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని ఆ పని చేతకాకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు తప్ప కాంగ్రెస్ పార్టీ కొత్తగా సాధించిందేమీ లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుత పాలనతో విసిగిపోయిన ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్ మాజీ సర్పంచ్ గాయత్రి బాల నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ పత్తి ఆంజనేయులు బిఆర్ఎస్ నాయకులు సంతోష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ భద్రతే అత్యంత ప్రాధాన్యత

**ఎస్ఈ బి .బిక్షపతి స్పష్టం**




గణేష్ మండపాలు, నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక తనిఖీలు, విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.బిక్షపతి స్పష్టం చేశారు. ఈ నెల 14న వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, విద్యుత్ అలంకరణలు, విగ్రహాల తరలింపు, నిమజ్జనం సమయంలో ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా ప్రజలు, భక్తులు, మండప నిర్వాహకులు, విద్యుత్ ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "పండుగ వేడుకల్లో ఆనందం ఎంత ముఖ్యమో, ప్రతి ఒక్కరి ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యం. ఒక చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉన్నందున విద్యుత్ భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి" అని ఎస్ఈ స్పష్టం చేశారు.

**నిమజ్జన మార్గాల్లో విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక సూచనలు**

విగ్రహాల ఎత్తు, ట్రక్కులు, క్రేన్ల ఎత్తును దృష్టిలో ఉంచుకుని నిమజ్జన మార్గాలను విద్యుత్ సిబ్బంది ముందుగానే క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. మార్గంలోని విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలను తనిఖీ చేయాలి. ప్రమాదకరంగా లేదా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లను గుర్తించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలి. నిమజ్జన మార్గాల్లో మార్గాల పరిశీలన పూర్తి చేసి, సంబంధిత అధికారుల ద్వారా ముందస్తుగా ధృవీకరించాలి. క్రేన్లు, భారీ వాహనాలు, ఎత్తైన విగ్రహాలు విద్యుత్ లైన్లకు తగలకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలకు, మండపం నిర్వాహులకు పలు సూచనలువిద్యుత్ లైన్లకు దగ్గరగా గణేష్ విగ్రహాలు, క్రేన్లు, మెటల్ ఫ్రేములు లేదా ఇతర అలంకరణ సామగ్రిని తీసుకెళ్లడం ప్రమాదకరమని, జాగ్రత్తగా, దూరంగా తీసుకువెళ్లాలని కోరుతున్నారు. విద్యుత్ తీగను నేరుగా తాకకపోయినా దగ్గరగా వెళ్లడం వల్ల విద్యుత్ ప్రసరణ/ఇండక్షన్ కారణంగా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కాబట్టి విద్యుత్ లైన్లకు సురక్షిత దూరం పాటించడం తప్పనిసరి. మండపాలు, నిమజ్జన మార్గాలు, ప్రధాన రహదారుల్లో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు , లూజ్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే ప్రజలు వాటిని తాకకూడదు. వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరుతున్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా ప్రమాణాలను పాటించాలని చెప్పారు. విద్యుత్ కనెక్షన్‌ను అధికారిక విద్యుత్ సిబ్బంది ద్వారానే పొందాలి. నాణ్యమైన, ×ו× మార్క్ కలిగిన వైర్లు, పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. సరైన సామర్థ్యం కలిగిన వీఐదీ/రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలి. జాయింట్లు, దెబ్బతిన్న వైర్లు, టేప్‌తో తాత్కాలికంగా చేసిన కనెక్షన్లను ఉపయోగించరాదు. విద్యుత్ వైరింగ్‌ను నీరు, తేమకు దూరంగా ఉంచాలి. వర్షం పడినప్పుడు తడిసిన వైర్లు, స్విచ్‌లు, విద్యుత్ పరికరాలను తాకరాదు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, వైర్లు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి. మండపాల వద్ద మెటల్ నిర్మాణాలు విద్యుత్ లైన్లకు దగ్గరగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కేబుల్ వైర్లపై ప్రత్యేక దృష్టిటీవీ, ఇంటర్నెట్ తదితర కేబుల్ వైర్లు విద్యుత్ స్తంభాలపై చిందరవందరగా లేదా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండకుండా సంబంధిత కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పండుగ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇలాంటి వైర్లను ప్రత్యేకంగా తనిఖీ చేసి ప్రమాదకర పరిస్థితులను తొలగించాలని సూచించారు.

**విద్యుత్ భద్రత , ప్రతి ఒక్కరి బాధ్యత**

విద్యుత్ భద్రతా నియమాలు పాటిస్తూ, టీజీఎన్పీడీసీఎల్ కు సహకరించి వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఆనందంగా, ముఖ్యంగా ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు లేకుండా సురక్షితంగా నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్ఈ విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ కోతలను అరికట్టి 18 గంటల విద్యుత్ ను రైతాంగానికి అందించాలి

**వలిగొండ సబ్ స్టేషన్ ముందు - సిపిఎం ధర్నా**

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 05**

విద్యుత్ కోతలను అరికట్టి గతంలో ఇచ్చిన విధంగా 18 గంటల కరెంటును రైతాంగానికి అందించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజు వలిగొండ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన 18 గంటల విద్యుత్ ను 12 గంటల నుండి 8 గంటల లోపు తగ్గించిందని దీనివల్ల ప్రస్తుతం రైతుల వరి పంట పొట్టదశకు చేరుకున్న సమయంలో కంకి చేతి కిందనే పరిస్థితులు ఏర్పడతాయని దీనితో ధాన్యం దిగుబడి తక్కువగా వచ్చి రైతులకు తీవ్రంగా నష్టపోతారని వెంటనే గతంలో ఇచ్చిన మాదిరిగా 18 గంటల కరెంటును అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో కొన్ని సబ్ స్టేషన్ ల పరిధిలోని కేవలం 7, 8 గంటలకే పరిమితం చేస్తున్నారన్నారు. వెంటనే రైతాంగానికి నష్టం చేసే చర్యలకు స్వస్తి చెప్పి సరైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కలుకూరి రామచందర్, భీమనబోయిన జంగయ్య, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, రైతు సంఘం నాయకులు మంగ బాలయ్య, కందగట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, చేగూరి నరసింహ, కొండూరు




సత్తయ్య, వట్టిపెల్లి చంద్రయ్య, ధ్యానబోయిన యాదగిరి, నారీ వెంకటేశం, పెద్దబోయిన భీమరాజు, దేశపాక రవి, నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం




**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 5 :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, పటాన్‌చెరు పోలీసులు పటాన్‌చెరు పట్టణంలోని జడ్పీహెచ్ పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ ఎం.రవీందర్, సీఐ ఆఫ్ పోలీస్, ఎస్ఐ (అడ్మిన్) శ్రీ ఎం. మహేశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరమణి, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాఠశాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు సమాజానికి మంచి పౌరులను అందించడంలో వారు చేస్తున్న విశిష్ట సేవలను అభినందిస్తూ, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థుల భద్రత, భవిష్యత్తుకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, నివారణ చర్యలు, రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ భద్రత, మహిళలు, బాలల భద్రత, విద్యార్థులు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్ ఫారమ్‌లను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఎటువంటి బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం, పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడం, అలాగే యువతతో పోలీసు శాఖకు సానుకూలమైన, బాధ్యతాయుతమైన సంబంధాన్ని ఏర్పరచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన సేవలను అభినందిస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, విద్యపై దృష్టి సారించాలని మరియు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన, చట్టాలను గౌరవించే పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ తరఫున ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**
**మీడియా టుడే , సెప్టెంబర్ 05**

మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ఆవరణలో శనివారం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే రూపొందుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం సామాజిక బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, సునంద, మౌనిక, కళ్యాణి, శమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, స్వాతి, సునీత, ఉష, లావణ్య తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు




# ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కాలనీలోని రిటైర్డ్ ఉద్యోగులను సన్మానించిన గౌరవ అధ్యక్షులు : వాకిటి అనంతరెడ్డి



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 05**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉద్యోగులను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం రోజు కాలనీవాసుల సమక్షంలో వారికి శాలువాతో సన్మానించిన శ్రీ వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డిలు కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం కాలనీలో నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావిలో డ్రగ్స్ వేట టీ హోటళ్లు, మెడికల్ షాపుల్లో సోదాలు

**-డ్రగ్స్ దందా చేస్తే జైలుకే!**

**మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఎస్సై హెచ్చరిక**




**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 5**

చిన్నంబావి: మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. టీ హోటళ్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఆర్ఎంపీ క్లినిక్‌లు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నార్కోటిక్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, మత్తు పదార్థాల విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్కోటిక్ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గోపాల్ సూచించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు గోపాల్, పరశురాముడు, కానిస్టేబుళ్లు కర్ణాకర్, రాంబాబు, స్పెషల్ డ్రగ్స్ డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బండారుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ములుగు జిల్లా సెప్టెంబర్05(మీడియా టుడే)**

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి: బండారుపల్లి--1 అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రేమలత ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు విద్యాబోధన అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పోషణ, అభివృద్ధి కోసం అంగన్వాడీ టీచర్లు చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బండారుపల్లి--1పోషణ అభియాన్ మమత, సూపర్ వైజర్ కామురునిసా బేగం, ప్రతిమ ఫౌండేషన్ నాగేశ్వర్రావు, అంగన్వాడీ టీచర్ కవిత, వినోద, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు బండ్ల ఏడుకొండలు ను అభినందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**నడిగూడెం,, సెప్టెంబర్ 05(మీడియా టుడే)--:**

గురుపూజోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల లో భాగంగా రామాపురం హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు చెందిన బండ్ల ఏడుకొండలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం స్వీకరించారు మొదటినుంచి తను పనిచేసే ప్రతి పాఠశాలలో మంచినీటి సౌకర్యార్థం వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తూ ప్రతి విద్యార్థికి దాతల ద్వారా నోట్ బుక్స్ ను అందిస్తూ అలాగే తను బోధించుచున్న పాఠశాలలోనే తన చిన్న కూతురు రోహిత ని 5వ తరగతి లో జాయిన్ చేసి, రెండో కూతురుని బహుగంధ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే జడ్పీహెచ్ఎస్ బరాఖత్ గూడెం ( మునగాల మండలం)చదివిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులకు గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు.. అలాగే ప్రతిరోజు పాఠశాలలో నిత్యం 90 శాతం హాజరను నమోదు చేస్తు, ఎఫ్ ఎల్ ఎన్ లాంటి కార్యక్రమాలు చురుకుగా పాఠశాలలో అమలు చేస్తూ సక్రమంగా బడికి రాని విద్యార్థుల పట్ల నిరంతరం వారి తల్లిదండ్రులను సంప్రదించి బడికి వచ్చేలా చేస్తూ, ఏ ఐ ద్వారా పాఠ్యాంశాలను రూపొందించి నూతన పద్ధతులను పాఠశాలలు జాలి ఆక్టివిటీస్ ద్వారా పిల్లలు సృజనాత్మకతను జోడిస్తూ పాఠాలను బోధిస్తున్నారు. ఇలాంటి సేవను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఏడుకొండల ను జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్,మండల విద్యాధికారి వనం సత్యనారాయణ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపయ్య అభినందించారు.

# లోక్ అదాలత్ కేసులు పరిష్కారానికి వేగం

## - క్రిమినల్ కాంపౌండబుల్ కేసుల సత్వర పరిష్కారంపై అధికారుల సమీక్ష





**నిర్మల్ సెప్టెంబరు 5.మీడియా టుడే జిల్లా ప్రతినిధి** :ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు పోలీసు, ప్రాసిక్యూషన్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. శ్రీవాణి సూచించారు. సెప్టెంబరు 12న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసేందుకు నిర్మల్ జిల్లాలోని న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను గుర్తించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.జాతీయ లోక్‌అదాలత్ నేపథ్యంలో పెండింగ్ కేసుల పరిష్కారంపై పోలీసు, న్యాయశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌అదాలత్‌లో పరిష్కరించేందుకు అర్హత కలిగిన కేసుల వివరాలను పరిశీలించారు. కేసుల వారీగా పరిస్థితిని సమీక్షిస్తూ సంబంధిత కక్షిదారులతో సమన్వయం చేయడం, వారికి లోక్‌అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం, రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించడం వంటి అంశాలపై చర్చించారు.పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టికోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్హత కలిగిన క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని సమావేశంలో సూచించారు. సంబంధిత దర్యాప్తు అధికారులు కేసుల వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన పత్రాలను సకాలంలో సిద్ధం చేయాలని ఆదేశించారు. కేసులకు సంబంధించిన కక్షిదారులతో సమన్వయం చేస్తూ లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఆన్‌లైన్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి కేసుల వివరాలను సకాలంలో నమోదు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులు సూచించారు. సాంకేతిక వ్యవస్థను సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా కేసుల పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో పోలీసు, ప్రాసిక్యూషన్, న్యాయస్థానాల మధ్య సమన్వయం అత్యంత కీలకమన్నారు. కేసుల దర్యాప్తును నాణ్యతతో పూర్తి చేసి, కోర్టు ఆదేశాల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని దర్యాప్తు అధికారులకు సూచించారు. లోక్‌అదాలత్‌కు అర్హత కలిగిన కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులతో సమన్వయం చేయాలని తెలిపారు.కేసుల పరిష్కారంలో ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా సమిష్టి కృషి చేయాలని సూచించారు. లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారానికి అవకాశం ఉన్న కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలకు సమాచారం అందించి న్యాయపరమైన ప్రక్రియను సులభతరం చేయాలని పేర్కొన్నారు.జిల్లా సెషన్స్ జడ్జి ఎస్. శ్రీవాణి మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల మేరకు పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జాతీయ లోక్‌అదాలత్‌లో అర్హత కలిగిన కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా పోలీసు, ప్రాసిక్యూషన్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కక్షిదారులకు లోక్‌అదాలత్ ప్రక్రియపై అవగాహన కల్పించడం ద్వారా కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సంబంధిత అధికారులు కేసుల వివరాలను సక్రమంగా సిద్ధం చేసి, అవసరమైన ప్రక్రియను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.సెప్టెంబరు 12న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని విభాగాల అధికారులు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అర్హత కలిగిన కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి పి. రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దేవేందర్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, సీడీఓలు, న్యాయస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# కృష్ణాష్టమి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 5 :** కృష్ణాష్టమి జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీకృష్ణ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలో జలగరి ఏట్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ బ్రహ్మోత్సవం ఊరేగింపులో పాల్గొని భక్తులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జేపీ కాలనీలో మురళి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన భజన కార్యక్రమం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమద్భాగవతం పుస్తకాన్ని మాద్రి పృథ్వీరాజ్ అందజేశారు. అలాగే పటాన్‌చెరు యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జయంతి వేడుకలు, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఉట్టి కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. శాంతినగర్‌లో పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో, అలాగే రామచంద్రాపురం యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుని బోధనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని, ధర్మం, సత్యం, న్యాయం, సమాజ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెంచుల పునరావాస కుటుంబాలకు రూ.4.50 కోట్లతో అభివృద్ధి పనులు

## బాచారంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు,ఎంపీ, కలెక్టర్.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5):**
నాగర్‌కర్నూల్ నల్లమల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన 257 చెంచు కుటుంబాల పునరావాసం కోసం నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలంలోని బాచారం గ్రామంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణ పనులకు శనివారంబాచారం గ్రామంలో రూ.4.50 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పునరావాస కాలనీ నిర్మాణ పనులకు రాష్ట్ర రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు కుటుంబాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పునరావాస కాలనీలో సురక్షితమైన, గౌరవప్రదమైన జీవన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. కాలనీలో అవసరమైన రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఎఫ్‌డీఓ చంద్రప్రకాశ్ సింగల్ చర్లపల్లి పాచారం, అదనపు కలెక్టర్ దేవసహాయం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన చెంచు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి కళ్యాణ మహోత్సవం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 5 :**
శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త శ్రీమతి మెట్టు రమాదేవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ బి. భూపాల్ రెడ్డి , పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ , కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ , పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాయి తేజ, మహేష్, ఐశ్వర్య ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ బహుమతులను అందజేశారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే కాజు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. భక్తులు భజనల్లో పాల్గొని స్వామివారి నామస్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సప్పన్నదేవ్ , సీపీఐ ప్రకాష్ , మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ గారు,112వ డివిజన్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్,గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ గారు,నీలం మధు ముదిరాజ్ , నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అన్నదాన కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, అన్నప్రసాద వితరణతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో సందడిగా మారింది.

# మధ్యవర్తులను ఆశ్రయించొద్దు

## మున్సిపల్ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే

### ఆర్థిక లావాదేవీలపై నేరుగా ఫిర్యాదు చేయండి: కమిషనర్ హన్మంత రెడ్డి.



**సూర్యాపేట, సెప్టెంబర్ 05 (మీడియా టుడే):**
మున్సిపాలిటీ ద్వారా అందించే వివిధ సేవలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో, నిబంధనల మేరకు జరుగుతున్నందున ప్రజలు ఎలాంటి మధ్యవర్తులు, దళారులను ఆశ్రయించవద్దని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భవన నిర్మాణ అనుమతులు, ఎల్‌ఆర్‌ఎస్ ప్రొసీడింగ్స్, ఇంటి నంబర్ల మంజూరు, జనన--మరణ ధ్రువీకరణ పత్రాల జారీ తదితర సేవలను నిర్దేశిత నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నట్లు తెలిపారు.ఆయా సేవలు ఇప్పిస్తామంటూ ఎవరైనా మధ్యవర్తులు డబ్బులు డిమాండ్ చేస్తే వారి మాటలు నమ్మవద్దని స్పష్టం చేశారు.మున్సిపల్ సిబ్బంది ఎవరైనా సేవల కోసం డబ్బులు అడిగినా, ఇతర ఆర్థిక లావాదేవీలకు పాల్పడాలని కోరినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కమిషనర్ కోరారు. ఫిర్యాదులపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం మున్సిపల్ సేవలు అందించడమే లక్ష్యమని హన్మంత రెడ్డి పేర్కొన్నారు.

# చంద్రకల్ గ్రామ అభివృద్ధికి సహకరించండి

## ఎంపీ డా,మల్లు రవికి వినతి పత్రం అందజేసిన సిపిఐ నేతలు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5):**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసినటువంటి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు ఎంపీ మల్లు రవి ని సిపిఐ చంద్రకల్ గ్రామ నాయకులు బండి లక్ష్మీపతి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కందూరి వెంకటమ్మ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు, పుట్ట కురుమయ్య వార్డు మెంబర్, పుట్ట స్వామి, దాసరి మల్లేష్, శివుడు, కలిసి ప్రధాన రహదారి నుండి గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు మరియు గ్రామంలోని చాకలి బాలస్వామి ఇంటి నుండి ఊరకుంట వరకు, అదేవిధంగా గిర్ని దగ్గర నుంచి ఊరకుంట వరకు అదేవిధంగా ప్రధానంగా ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీలను మరియు హైమస్ లైట్లను ఎంపీ నిధుల ద్వారా నిధులు విడుదల చేసి ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ సిపిఐ నేతలు వినతిపత్రం సమర్పించారు వీటన్నిటికీ సానుకూలంగా స్పందించి వీటన్నిటిని ఏర్పాటు చేయిస్తానని మల్లు రవి మాట ఇచ్చినందుకు వారికి చంద్రకల్ గ్రామ శాఖ సిపిఐ పార్టీ తరఫున విప్లవాభి వందనాలు తెలియజేశారు.

# బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై అరెస్టులు

## జేఏసీ నేతల ముందస్తు అరెస్ట్.. పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం.

### సూర్యాపేట మీదుగానే 65వ జాతీయ రహదారికి సమాంతరంగా అలైన్‌మెంట్ కొనసాగించాలి.



**సూర్యాపేట, సెప్టెంబర్ 05 (మీడియా టుడే)**
శంషాబాద్--సూర్యాపేట మీదుగా చెన్నైకు ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను మార్చడాన్ని నిరసిస్తూ సూర్యాపేటలో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో గత 50 రోజులుగా కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా జేఏసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. నకిరేకల్‌లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి, కో-కన్వీనర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నర్సింహను శనివారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరినీ మధ్యాహ్నం 2 గంటల వరకు పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించిన అనంతరం, నకిరేకల్‌కు వెళ్లబోమని సెల్ఫ్ బాండ్ డిక్లరేషన్ రాయించుకొని విడుదల చేసినట్లు వారు తెలిపారు.అనంతరం జానకిరెడ్డి, చలమల్ల నర్సింహ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తొలుత శంషాబాద్--సూర్యాపేట మీదుగా అమరావతి, చెన్నై వైపు బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ప్రకటించిందని, అనంతరం అలైన్‌మెంట్‌ను మార్చడం ద్వారా సూర్యాపేటకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. సూర్యాపేట మీదుగా 65వ జాతీయ రహదారికి సమాంతరంగా గతంలో ప్రకటించిన అలైన్‌మెంట్‌ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.సూర్యాపేటకు రైలు సౌకర్యం కోసం ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారని, ప్రస్తుతం వచ్చిన అవకాశాన్ని కూడా కోల్పోయే పరిస్థితి ఏర్పడటం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై తగిన శ్రద్ధ చూపకపోవడం వల్లే సూర్యాపేటకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు.బుల్లెట్ ట్రైన్‌ను సూర్యాపేట మీదుగా సాధించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, వ్యాపార--వాణిజ్య వర్గాలు, ప్రజా సంఘాలతో కలిసి జేఏసీగా ఏర్పడి గత 50 రోజులుగా ర్యాలీలు, నిరసనలు, హైవే నిరసనలు, జలదీక్షలు, రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నకిరేకల్ పర్యటన సందర్భంగా నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఉద్దేశంతో తమను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వారు తీవ్రంగా ఖండించారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా సూర్యాపేట మీదుగా 65వ జాతీయ రహదారికి సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను కొనసాగించే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే తెలంగాణ ఉద్యమాన్ని తలపించే స్థాయిలో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి బుల్లెట్ ట్రైన్‌ను సూర్యాపేట మీదుగా సాధించుకుంటామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం - ప్రహ్లాద్ రావు



**కులకచర్ల, (మీడియా టుడే) సెప్టెంబర్ 05:**
భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కులకచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దిశా కమిటీ సభ్యులు డాక్టర్ జానకి రామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలు మరువలేనివని అన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానం, దేశభక్తిని పెంపొందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సర్పంచ్ వర్త్యాళ్ళ అంజిలయ్య, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, ప్రిన్సిపల్ దేవి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిరుపేదలకే ఇవ్వాలి మాజీ మంత్రి ఎర్రబెల్లి



**జనగామ జిల్లా మీడియాటుడే సెప్టెంబర్ 05:**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించాలని,పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాల పేదలను గుర్తించి పారదర్శకంగా డ్రా పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని,కాంగ్రెస్ కార్యకర్తలకు అనుకూలంగా కేటాయింపులు చేయకూడదని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వినతి పత్రం సమర్పించారు. నిరుపేదలకు న్యాయం చేయకపోతే వేలాది మందితో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,పేదల ఇళ్ల విషయంలో రాజకీయం వద్దని,అర్హులైన ప్రతి నిరుపేదకు న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,దేవరుప్పుల మండల బిఆర్ఎస్ అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్ గౌడ్,చింత రవి,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి,సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏల సుందర్,తదితరులు పాల్గొన్నారు.

## కొడకండ్ల నుంచి తొర్రూర్‌కు భారీ బైక్ ర్యాలీ



**జనగామ జిల్లా కొడకండ్లమీడియాటుడే సెప్టెంబర్ 5 :**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తొర్రూర్‌లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి మద్దతుగా కొడకండ్ల మండలం నుంచి బిఆర్ఎస్ యూత్ మరియు సోషల్ మీడియా వారియర్స్ భారీ బైక్ ర్యాలీగా బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో యువత బైక్‌లతో తరలివచ్చి, ప్రజా సమస్యలపై తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని యూత్, సోషల్ మీడియా నాయకులు తెలిపారు. కొడకండ్ల నుంచి తొర్రూర్ వరకు యువత కదలికతో బైక్ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ యూత్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, విద్యార్థి నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

## గురువులే మనకు ప్రత్యక్ష దైవాలు



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 05:**
గురువులే మనకు ప్రత్యక్ష దైవాలు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోనీ ఎన్ హెచ్ సి కేంద్రంలో జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక శారీరక వైకల్యం కలిగిన వారి జీవితాల్లో మార్పులను తీసుకురావడం కోసం నిరంతరం పని చేస్తున్న ఎన్ హెచ్ సి సెంటర్ ఉద్యోగులను ,ట్రైనర్లను ఆమె ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు.

# వెండి దొంగలపై టైగర్స్ పంజా

- టైగర్స్ టాస్క్‌ఫోర్స్ దెబ్బకు దొంగల ఆట కట్టడి 25 కేసుల్లో నిందితుల ప్రమేయం.
- 16 కేసుల్లో చోరీ సొత్తు రికవరీ. - 12 కిలోల వెండి, కిరీటాలు, నగదు, కారు, మెల్టింగ్ యంత్రాలు స్వాధీనం.
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ.

**నిర్మల్ సెప్టెంబరు 5 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
నిర్మల్ జిల్లాలో దేవాలయాలు, ఇళ్లు, దుకాణాలను లక్ష్యంగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా ఆటకు జిల్లా పోలీసులు చెక్ పెట్టారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'టైగర్స్ టాస్క్‌ఫోర్స్' బృందం సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంది. భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన దర్యాప్తులో 25 దొంగతనం కేసుల్లో నిందితుల ప్రమేయం ఉన్నట్లు తేలింది. వీటిలో 16 కేసులకు సంబంధించిన చోరీ సొత్తును పోలీసులు రికవరీ చేశారు. చోరీ జరిగిన ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించడంతో పాటు నిందితుల కదలికలు, సాంకేతిక ఆధారాలు, గత నేరాల వివరాలను పోలీసులు విశ్లేషించారు. వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను అనుసంధానించి దర్యాప్తు చేయడంతో నిందితుల గుట్టు రట్టయింది .ఈ కేసుల్లో మారేపెద్ది రాజశేఖర్ (28) గడ్చంద రాజేశ్వర్ (26) కల్గద్దవార్ శ్రీకాంత్ (22), సారా సాయికిరణ్ (30) ను పోలీసులు గుర్తించారు. వీరికి వివిధ వృత్తులు ఉన్నప్పటికీ దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయ్యప్ప ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టు కిరీటం, ఉత్సవమూర్తి వెండి కిరీటం, వినాయక కిరీటాన్ని రికవరీ చేశారు. మహాలక్ష్మి ఆలయంలో వెండి నడుము గొలుసు, నగదు స్వాధీనం చేసుకున్నారు. శాస్త్రినగర్ ఆంజనేయస్వామి ఆలయంలో వెండి కిరీటాలు, వినాయక తొండం, చెవులు, వెండి హారం లభ్యమయ్యాయి. అలాగే కౌట్ల-కె, కిష్టాపూర్, వెంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో చోరీ చేసిన వెండి వస్తువులు, కిరీటాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందిరానగర్, ప్రియదర్శినినగర్, శాస్త్రినగర్, ఏఎన్ రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో జరిగిన హౌస్ బ్రేకింగ్ కేసుల్లోనూ చోరీ సొత్తును రికవరీ చేశారు. నిందితులు ఆంధ్రప్రదేశ్‌లోనూ దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఏలూరు ××× టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 500 గ్రాముల వెండి బిస్కెట్, గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 200 గ్రాముల వెండి బిస్కెట్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు మొత్తం 12 కిలోల వెండి ఆభరణాలు, రూ.67 వేల నగదు, నిస్సాన్ మాగ్నైట్ కారు, మెల్టింగ్ మెషిన్, గ్యాస్ పైప్ మెషిన్ స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని కేసులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోంది. వరుస దేవాలయ చోరీలు, హౌస్ బ్రేకింగ్ కేసులను ఛేదించి నిందితులను గుర్తించడం, అరెస్టు చేయడం, చోరీ సొత్తును రికవరీ చేయడంలో సమన్వయంతో పనిచేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ డా. జి. జానకి షర్మిల అభినందించారు. కేసుల ఛేదనలో కృషి చేసిన ఏఎస్పీ సాయి కిరణ్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు కృష్ణ, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గణేష్, శ్రీకాంత్, అశోక్, ఎస్.కె. గఫార్, హెడ్‌కానిస్టేబుల్ జగన్‌సింగ్, పీసీలు తిరుపతి, సతీష్ తదితరులను ఆమె అభినందించారు. దొంగతనాల నియంత్రణకు టైగర్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ప్రజలు ఇళ్లు, దుకాణాలు, దేవాలయాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.




# ఉపాధ్యాయుల సేవలకు పోలీసుల ఘన సన్మానం

**బీరంగూడ జడ్పీహెచ్ఎస్‌లో 33 మంది ఉపాధ్యాయులకు సత్కారం**

**907 మంది విద్యార్థులకు భద్రతపై అవగాహన**

**అమీన్పూర్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే):**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్పూర్ పోలీసుల ఆధ్వర్యంలో బీరంగూడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని 907 మంది విద్యార్థుల సమక్షంలో 33 మంది ఉపాధ్యాయులను విద్యారంగానికి వారు అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. అమీన్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎం. ప్రవీణ్‌రెడ్డి సీఐ) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయుల అంకితభావాన్ని కొనియాడారు. భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, సమాజ నిర్మాణంలో వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, మహిళల భద్రత, బాలల రక్షణ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, దాని దుష్ప్రభావాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను గౌరవిస్తూ వారి మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. విద్యపై పూర్తి దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఎటువంటి బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యా ులు లేదా పోలీసులను సంప్రదించాలని పేర్కొన్నారు .సోషల్ మీడియా దుర్వినియోగం లేదా మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారిని సమాజం చిన్నచూపు చూడకుండా, సానుభూతితో ఆదరించి సరైన మార్గంలో నడిపించాలని పోలీస్ అధికారులు సూచించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీసులు, సమాజం సమిష్టిగా వారికి అవసరమైన అవగాహన, మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తమ ప్రతిభను సద్వినియోగం చేసుకుని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని, బాధ్యతాయుతమైన, చట్టాలను గౌరవించే పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భద్రతను పెంపొందించడంతో పాటు పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలను మరింత బలోపేతం చేయడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అమీన్పూర్ పోలీసులు ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.



# విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదు

**శ్రీకాంత్ భీమా.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ మరియు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శ్రీకాంత్ భీమా డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయడంతో పాటు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులు, నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక అనేక మంది విద్యార్థులు తమ చదువులను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందే వరకు, స్కాలర్‌షిప్‌లు విడుదలయ్యే వరకు, నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు తాను వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తానని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ భీమా స్పష్టం చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత హక్కుల కోసం చేసే పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ మరియు బీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నరసింహ గౌడ్ ,పర్వతాలు ,మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,బిఆర్ ఎస్ వి నాయకులు వంశీ నాయక్ ,అశోక్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు

**ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి**

**తొర్రూర్,సెప్టెంబర్ 5 (మీడియా టుడే)**
గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదని,ఒక విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి అని తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి లా ఆదేశాల మేరకు, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ తొర్రూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన టీచర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా సోమ రజినీ రాజశేఖర్ పాల్గొని, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత గురువులదే అని పేర్కొన్నాను. ఉపాధ్యాయులు అందించే విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, నైతికత విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరికీ తీసిపోరు. సరైన ప్రోత్సాహం, అవకాశాలు, మార్గదర్శకత్వం అందితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే సత్తా మన విద్యార్థుల్లో ఉంది. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, గురువుల మార్గదర్శకత్వంలో కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చాను .ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తుకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధిగా నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రతి గురువుకు హృదయపూర్వక టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని



విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై కొరడా

## అనుమతులు లేని సెల్లార్ సీజ్!

### రాజేశ్వరి--హుడా లేఔట్‌లో టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు

**అమీన్పూర్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే):**



అమీన్పూర్ డివిజన్ పరిధిలోని రాజేశ్వరి--హుడా లేఔట్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సెల్లార్‌పై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టినట్లు గుర్తించిన అధికారులు సెల్లార్‌ను సీజ్ చేశారు. అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు అమీన్పూర్ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై తనిఖీలు కొనసాగుతాయని, అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని గోకుల్ నగర్ శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ఉత్సవాల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఆలయంలో శ్రీకృష్ణ పరమాత్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ధర్మం, సత్యం, నీతి, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఫైర్!

## అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

### సెప్టెంబర్ 6న ఇందిరాపార్క్ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి




**ఉప్పల్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే ప్రతినిధి):**
అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా దూరంగా ఉంటున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఈసీఐఎల్ చౌరస్తాలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరుకాకపోవడం సరికాదని వారు విమర్శించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేసీఆర్ అసెంబ్లీకి దూరంగా ఉండటం సరికాదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి హాజరుకాని కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. అలాగే సెప్టెంబర్ 6న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ సెల్‌ల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

## అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):**




నేడు ఆదివారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ రహీం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన 1000 రోజుల పాలనను పురస్కరించుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ బైకు ర్యాలీ ప్రధాన ఉద్దేశం అని శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకురేపటి బైకు ర్యాలీ కార్యక్రమం ఉదయం 9 గంటలకు హాజీపూర్ చౌరస్తా నుండి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని. కావున గ్రామా మండల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం కోరారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# నీళ్లు.. నిధులు నియామకాలు సమాన హక్కుల సాధనే లక్ష్యం

## ఎంపల్ల పురుషోత్తం రెడ్డి -నూతన ప్రజాస్వామిక తెలంగాణ కోసం ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకం కావాలి




**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,సెప్టెంబర్ 05:**
ఎందరో అమరుల బలిదానాలు, ప్రజల పోరాటాలు, ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు ఇంకా పూర్తి స్థాయిలో నెరవేరలేదని, నీళ్లు, నిధులు, నియామకాలు, ఉచిత విద్య, ఉపాధి, నాణ్యమైన ఉచిత వైద్యం, సమానత్వం, సమాన హక్కుల కోసం మరో ప్రజా ఉద్యమం అవసరమని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజాసంఘాలు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, అయితే రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు కనిపించడం లేదన్నారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడంలో పోటీపడుతున్నారనే విమర్శలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకమై నూతన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ జేఏసీ పిలుపునిచ్చింది. 32 ప్రజాసంఘాలతో తెలంగాణ జేఏసీ పునర్నిర్మాణంప్రజల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 32 ప్రజాసంఘాల ప్రతినిధులు ఏకమై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్రజాసంఘాలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులను సమన్వయం చేస్తూ జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. లినల్లగొండ జిల్లా చైర్మన్‌గా ఎంపల్ల పురుషోత్తం రెడ్డిఈ క్రమంలో నల్లగొండ రైల్వేస్టేషన్ సమీపంలోని ఓపెన్ పార్కులో నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాస్వామికవాదులు, ఉద్యమకారులు, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాలిగౌరారం మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన ఎంపల్ల పురుషోత్తం రెడ్డిని తెలంగాణ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపల్ల పురుషోత్తం రెడ్డి ఎన్నిక రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ నిర్ణయమని తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక శక్తులను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించాలని సూచించారు. అన్ని శక్తులను కలుపుకుని పోరాడుతా: ఎంపల్ల పురుషోత్తం రెడ్డితనపై నమ్మకంతో నల్లగొండ జిల్లా చైర్మన్‌గా ఎన్నుకున్న తెలంగాణ జేఏసీ రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డికి ఎంపల్ల పురుషోత్తం రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ జిల్లాలోని అన్ని ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, కార్మికులు, కర్షకులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు, రాజకీయ పార్టీలను కలుపుకుని నూతన ప్రజాస్వామిక తెలంగాణ కోసం జరిగే పోరాటంలో ముందుండి పనిచేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నల్లగొండ జిల్లా ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు, మేధావులకు, ఉద్యమకారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అంటే కేవలం ఒక రాష్ట్రం ఏర్పడటం కాదు.. ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు రావడం. అమరుల త్యాగాలకు నిజమైన నివాళి అంటే.. ప్రతి పేదవాడికి న్యాయం, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం, ప్రతి బిడ్డకు ఉచిత విద్య, ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించే తెలంగాణను నిర్మించడం. అందుకోసం ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఏకమై నూతన ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం మరో ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ చైర్మన్ జి. కరుణాకర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ నాయకులు పైళ్ల మన్మథరెడ్డి, రిటైర్డ్ టీచర్ యానాల పాపిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముచ్చపోతుల వెంకన్న, గంధం అశోక్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యార శ్రీను, వేల్పుల వెంకన్న, బహుజన సమాజ్ పార్టీ నాయకులు వేముల సహదేవుడు, చింతపల్లి సైదులు, తెలగమల్ల యాదగిరి, శనగోని సత్తయ్య, తండు పున్నయ్య, సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ భూమి రిపోర్టర్ వేముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై 4వ రోజు బగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు, యువత, విద్యార్థులు

## -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే సెప్టెంబర్05:**
తొర్రురు మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ,యువత,విద్యార్థులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర నిరసనగా బైక్ ర్యాలీ కార్యక్రమం. 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యార్థుల జీవితాలను నట్టేట ముంచి హామీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన చేసిందిరేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు. విద్యార్థినిలకు స్కూటీ లు అని మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం2 లక్షల ఉద్యోగాలు అని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన నోటిఫికేషన్ లు కూడా పూర్తి చేయలేని ఈ రేవంత్ రెడ్డి. విద్యార్థులకు 5 లక్షల రుపాయల గ్యారంటీ కార్డు అని గద్దెనెక్కినాక గ్యారంటీ కార్డును గంగలో కలిపిన మూర్ఖుడు ఈ రేవంత్ రెడ్డి. విద్యార్థులకు కనీసం స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వలేని స్థితి లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. గతంలో కెసిఆర్ ఇచ్చిన ఓవర్సీస్ స్కాలర్షిప్ లు కూడా ఆపేసి విద్యార్థుల జీవితాలను అగమ్యగోచారం గా మార్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులను మోసం చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వంవిద్యార్థుల పట్ల యువత పట్ల ఒక విజన్ ఉన్న లీడర్ కెసిఆర్ .బిఆర్ఎస్ అధిష్ఠానం పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 1000 రోజులు అయినా కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదనే ఉద్దేశంతో నిరసనలలో భాగంగా 4వ రోజు మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండల కేంద్రంలో దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి, రాయపర్తి, పెద్దవంగర, తొర్రురు మండలాల యువత ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు నడుస్తున్న కూడా రాష్ట్ర ప్రజానీకానికి చేసింది ఏమి లేదని ఎద్దేవ చేశారు, రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మేలర్ అతనికి సంచులు నింపుకొవడం తప్ప పాలన మీద అవగాహన లేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు అవుతున్న ఆరు గ్యారంటీలు అమలు చేసింది లేదు. మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద 2500/- రూపాయలు ఇస్తామని చెప్పి కూడా ఇప్పటి వరకు అమలు చేసింది లేదని అన్నారు, కేసీఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ తో పాటు తులం బంగారం ఇస్తామని బూటకపు మాటలు చెప్పి మహిళలను మోసం చేసింది రేవంత్ రెడ్డి అన్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు నెలకు 4000 ఇస్తామని చెప్పి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు, అంతేకాకుండా వికలాంగులకు 6000/- ఇస్తామని చెప్పారు వికలాంగుల సంక్షేమం కోసం ఎనడైనా రేవంత్ రెడ్డి ఆలోచించాడా అని అన్నారు. మహిళలకు స్కూటి, లాప్టాప్ లాంటివి సమకూర్చి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని చెప్పావు కదా రేవంత్ ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు, మహిళలకు చెప్పాల్సిన





బాధ్యత ఉందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాం లో ప్రజలు, మహిళలు సంతోషంగా జీవించారని తెలిపారు. ప్రజలు అడగకున్న కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు, వృద్ధులకు పెన్షన్ 500/- నుండి 2000/- చేసి వారి సంక్షేమానికి అండగా ఉన్నారని తెలిపారు, ఒంటరిగా జీవించే మహిళలకు కూడా పెన్షన్ 2000/- ఇచ్చి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపరాని తెలిపారు, వికలాంగులకు 4000/- పెన్షన్ ఇచ్చి వారి కాళ్ళ మీద వారె జీవించే విధంగా కృషి చేసిన మహానుభావుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పీడ విరగడ అవడానికి ఇంకో రెండు సంవత్సరాల కాలం ఉంది తరువాత మళ్లీ వచ్చేది కేసీఆర్ సర్కార్ అని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసింది చేసేది కూడా కేసీఆర్ గారే అని చెప్పారు. కేసీఆర్ పాలనే తెలంగాణ కు శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర హోటల్లో జాబితా సవరణ హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 05
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శనివారం జిల్లాలోని అంతాయిపల్లి, ఉప్పరపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ లను ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- 2026లో భాగంగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో మ్యాప్పింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు మరియు ఓటర కార్డ్ లో ఉన్న వ్యత్యాసల కేటగిరీల ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. కొత్తగా నమోదు చేసుకునే ఓటర్లు ఫారం --6, చిరునామా మార్పు కోసం ఫారం -- 7 , మరణించిన/శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లు ఫారం -- 8 ఓటర్లకు అందచేసి, అవగాహన కల్పిస్తూ ఈ ప్రక్రియను తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధ్రువపత్రాలను ధృవీకరించిన అనంతరము సంబందిత పత్రాలను అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ వెంకట రెడ్డి, ఏఈఆర్ఓ మధుసూదన్ రెడ్డి , బిఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 (మీడియా టుడే):**
మిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను కొనియాడారు. గురువు దేవుడితో సమానమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధర్మనాయక్, హెడ్‌మాస్టర్ లాలునాయక్, ఉపాధ్యాయులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, 5వ వార్డు ఇన్‌చార్జి కేతావత్ జవహర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొమ్ము దాసు, కొండా లక్ష్మణ్, ప్రవీణ్, బొంగర్ల వినోద్, వేణు, సైదులు, అభి, శివ, దైద, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**
ఘట్‌కేసర్‌లోని ఔషాపూర్ వద్ద గల డీజీ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన బడంగ్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి గారి కుమారుడు కనిష్క్ రెడ్డి, మనీషా రెడ్డి వివాహ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదిగ మహా దండోరా నేత కాసారం కృష్ణయ్య

**ధ్జుశ్రీఖజూబతీ(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సమక్షంలో రంగారెడ్డి జిల్లా మాదిగ మహా దండోరా ప్రధాన కార్యదర్శి కాసారం కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాసారం కృష్ణయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ అంశంపై సానుకూలంగా స్పందించి, ఏబీసీడీలలో మాదిగల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చినందుకు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి దేపా భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి కప్పటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై ఘనంగా బైక్ ర్యాలీ



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**
తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలనను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గం ప్రశాంత్ హిల్స్ డివిజన్‌లో రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీ నిర్వహిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ రైతు దీక్షలో బీజేపీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**
రైతుల భూములకు సంబంధించిన 22/ఉా.ూా. అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈరోజు ఉదయం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ రామచందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్షలో బీజేపీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి బీజేపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల భూముల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు బీజేపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల శంకర్, రాకేష్ రెడ్డి, కాట్రపల్లి వెంకట్ రమణ రెడ్డి, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడికి 40 తులాల వెండి కిరీటం దాతల వితరణ.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 5):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయం దేవాలయ ఉన్న విఘ్నేశ్వర స్వామి వారికి 40 తులాల 97000: వేల రూపాయలు విలువ గల వెండి కిరీటం ను అచ్చంపేట పట్టణానికి చెందిన చంద్రశేఖర్ భూదేవి దంపతుల కుమారుడు శ్రీకాంత్, కూతురు కీర్తనలు శ్రీ భ్రమరాంబ ఆలయంలోని విఘ్నేశ్వరుడికి వితరణ చేశారు. వారికి అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆలయఅధ్యక్షులు పోకల శ్రీధర్, కోశాధికారి కేతేపల్లి వెంకటేష్,మహిళ కమిటీ అధ్యక్షురాలు అంగిరేకుల రమాదేవి, కార్యదర్శి పెద్ది వరలక్ష్మి, కోశాధికారి పర్వతాపురం అవంతి,

# అజోల్లా సాగుతో రైతులకు మేలు: కీతవారిగూడెంలో అవగాహన సదస్సు



**? గరిడేపల్లి : సెప్టెంబర్ 5: మీడియా టుడే:**
సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఏలూరులోని సిహెచ్ .ఎస్ .డి . సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల విద్యార్థినులు, గడ్డిపల్లి శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే ) ఆధ్వర్యంలో గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం (ఆర్ ఏ డబ్ల్యూ ఈ పి )లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ?ఈ సందర్భంగా అజోల్లా సాగు, దాని ఉపయోగాలు మరియు వ్యవసాయంలో దాని ప్రాముఖ్యత గురించి రైతులకు స్పష్టంగా వివరించారు. వరి వంటి పంటల్లో అజోల్లాను సేంద్రియ నత్రజని వనరుగా, జీవ ఎరువుగా ఉపయోగించడం వల్ల నేల సారం పెరుగుతుందని, అలాగే రసాయన ఎరువుల వాడకాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని విద్యార్థినులు తెలిపారు. అంతేకాకుండా, పశువులకు అజోల్లాను పోషకాహారంగా అదించడం ద్వారా పాలు, మాంసం దిగుబడి పెరుగుతుందని వివరించారు. ?ఈ గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు కీతవారిగూడెం రైతులతో నేరుగా భాగస్వాములై ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రియ వ్యవసాయం, పంటల యాజమాన్యం మరియు నూతన సాంకేతికతలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడటం, రైతులలో సమగ్ర అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని విద్యార్థినులు వెల్లడించారు.

# తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం.. ప్రశంసా పత్రాలు అందజేసిన కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )సెప్టెంబర్ 05 న్యూస్**



తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువలను బోధిస్తూ, క్రమశిక్షణను నేర్పిస్తూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. ఆదర్శ జీవితం గడిపి అత్యున్నత స్థానానికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తే సులభంగా అర్థమవుతుందో ఉపాధ్యాయులు తెలుసుకుని, వారు ఆసక్తి చూపుతున్న రంగాలను గుర్తించి ఆయా రంగాల్లో మంచి విద్యను అందించాలని అన్నారు. చదువుతో పాటు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించేలా, సమాజానికి మంచి పేరు తీసుకువచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతో ఉందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, ప్రిన్సిపల్ రామస్వామి రెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 (మీడియా టుడే):**



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతి ని పురస్కరించుకొని నిర్వహించే ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాలలోని ఉపాధ్యాయులను సన్మానించి, ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, విలువలు, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి అవసరమైన మార్గనిర్దేశం చేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బాధ్యత మరింత గొప్పది. ఎందుకంటే ఒక బాలిక చదువుకుంటే ఒక కుటుంబం ఎదుగుతుంది. ఒక బాలిక ఉన్నతంగా ఎదిగితే ఒక తరం మారుతుంది. విద్యావంతురాలైన ఒక మహిళ సమాజాన్ని మార్చగలదు. అందుకే ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి బాలికలో నేను ఒక భవిష్యత్తు డాక్టర్‌ను, ఇంజనీర్‌ను, ఉపాధ్యాయురాలిని, శాస్త్రవేత్తను, పోలీస్ అధికారిణిని, ఐఏఎస్ అధికారిణిని, ప్రజాప్రతినిధిని చూడాలనుకుంటున్నానని అన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడికి ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ఏర్పాటుపై నిబంధనలు వెల్లడించాలి

## కలెక్టర్‌కు ఆర్టీఐ ద్వారా విన్నపం చేసిన బత్తిని శ్రీనివాస్‌గౌడ్



**నర్సంపేట పట్టణం సెప్టెంబర్ 05,మీడియా టుడే .**
సంఘ సంస్కర్తలు, సమాజ సేవకులు, ప్రజా సేవలో కీర్తిశేషులైన ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు సంబంధించిన ప్రభుత్వ, చట్టపరమైన నిబంధనలను స్పష్టంగా వెల్లడించాలని కోరుతూ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ (మాజీ ఏఎంసీ చైర్మన్, నర్సంపేట) వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్--2005 కింద దరఖాస్తు చేశారు. జీవితాంతం ప్రజల కోసం, ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్తలు, సమాజ సేవకుల సేవలను స్మరించుకునేందుకు వారి అభిమానులు, ప్రజలు విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని దరఖాస్తులో పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖుల విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి వారి సేవలను స్మరించుకుంటున్నారని తెలిపారు. అయితే విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన నియమ నిబంధనల విషయంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. నర్సంపేటలో దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపన విషయంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.

**ఒక్కో చోట ఒక్కో విధానం**
పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని అనుమతి తీసుకుని తామే ఏర్పాటు చేస్తామని అధికార పార్టీ వారు చెబుతున్నారని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అయితే విగ్రహ ఏర్పాటుకు అనుమతి కోరుతూ ఆయన అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఇప్పటికే పలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారులు ఒక్కో మండలంలో ఒక్కో విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేస్తే తమ పరిధి కాదని, గ్రామ కార్యదర్శి పరిధిలోకి వస్తుందని చెబుతున్నారని తెలిపారు. సర్పంచ్, గ్రామ కార్యదర్శులకు దరఖాస్తు చేస్తే రెవెన్యూ శాఖ పరిధిలోని అంశమని చెబుతున్నారని పేర్కొన్నారు. పోలీసులు మాత్రం గద్దెలు కూల్చివేయడం మాత్రమే తమ పని అన్నట్లుగా వ్యవహరిస్తూ, కలెక్టర్ నుంచి అనుమతి వస్తే తప్ప చర్యలు ఆపబోమని చెబుతున్నారని ఆరోపించారు. ఈ పరిణామాలతో నర్సంపేట ప్రజలు, పెద్ది సుదర్శన్‌రెడ్డి అభిమానుల మనోభావాలు దెబ్బతింటున్నాయని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**1990 నుంచి నిబంధనలు కావాలి**
విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి 1990 నుంచి 2026 వరకు అమలులో ఉన్న ప్రభుత్వ, చట్టపరమైన నిబంధనల వివరాలను అందించాలని ఆర్టీఐ దరఖాస్తులో కోరారు. గ్రామ, పట్టణ స్థాయిలో దరఖాస్తులను ఏ శాఖకు సమర్పించాలి? అనుమతి ఇచ్చే అధికారం ఏ శాఖకు ఉంది? దరఖాస్తు చేసుకున్న తర్వాత ఎన్ని రోజుల్లో అనుమతి ఇవ్వాలి? రుసుము ఏమైనా ఉంటే ఎంత? దానిని డీడీ, చెక్ తదితర ఏ రూపంలో చెల్లించాలి? వంటి వివరాలను వెల్లడించాలని కోరారు. అధికారంలో ఉన్నవారికి ఒక రకమైన నిబంధనలు, సామాన్యులకు మరో రకమైన నిబంధనలు ఉన్నాయా? ఉంటే వాటి వివరాలను కూడా తెలియజేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు.

**నర్సంపేట నియోజకవర్గంపై వివరాలు**
నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 1990 నుంచి ఇప్పటివరకు విగ్రహాల ప్రతిష్ఠాపనకు సంబంధించి కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన దరఖాస్తులు ఎన్ని? వాటిలో మంజూరైన అనుమతులు ఎన్ని? అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాలు ఎన్ని? అనే వివరాలను కూడా కోరారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా జరిగిన పరిణామాలు, పొరపాట్లు పునరావృతం కాకుండా, అధికారులు, అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలను కూలంకషంగా తెలుసుకుని పాటించాలనే ఉద్దేశంతోనే ఆర్టీఐ ద్వారా వివరాలు కోరుతున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తాము ఏ పార్టీకి, ఏ నాయకుడి విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకం కాదని, అయితే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠాపన విషయంలో ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కలెక్టర్ ఇచ్చే సూచనల మేరకు నడుచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇకపై అధికారులకు గాని, పెద్ది సుదర్శన్‌రెడ్డి అభిమానులకు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ఆర్టీఐ నిబంధనల ప్రకారం అవసరమైన రుసుమును చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని దరఖాస్తులో పేర్కొన్నారు.

# నీట్‌లో సత్తా చాటిన మహతికి ఎమ్మెల్యే అభినందనలు

## జాతీయ స్థాయిలో 3,759వ ర్యాంకు.. తెలంగాణలో 117వ ర్యాంకు

## విద్యాభ్యాసానికి అయ్యే పూర్తి ఖర్చు భరిస్తానని హామీ



**ఉప్పల్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే ప్రతినిధి):**
నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఆలిండియా స్థాయిలో 3,759వ ర్యాంకు, తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 117వ ర్యాంకు సాధించిన బీరప్పగడ్డ డివిజన్ కళ్యాణపురి కాలనీకి చెందిన మహతి షిరాల్కర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించారు. 99.08 శాతం సాధించి మెరుగైన ర్యాంకు పొందిన మహతిని ఆమె నివాసంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మహతి సాధించిన విజయం ఆమె పట్టుదల, కష్టానికి దక్కిన ఫలితమని అన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. మహతి తల్లిదండ్రులు అమిత్, లలితను కూడా అభినందించారు. మహతి ఉన్నత విద్యకు సంబంధించిన ఫీజులన్నింటినీ తాను భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మహతికి మరోసారి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణపురి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు టీఆర్ వికాస్, జీఎస్ గణేష్ కుమార్, జేఎస్ ప్రదీప్, సిఎస్ మాధవి రెడ్డి, ఏఎస్ఎన్ మూర్తి, శ్వేత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, సెప్టెంబర్ 6, 2026

## కాంగ్రెస్ 1000 రోజుల ప్రజాపాలనను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా బైక్ ర్యాలీ





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలనను పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంత్ హిల్స్ డివిజన్ 58లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత గుప్తా గారు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌లపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ దీూాలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్తకు సామిడి గోపాల్ రెడ్డి గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నర్సంపేట డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం: డైరెక్టర్ చింతల నరేందర్**




**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 5(మీడియా టుడే న్యూస్ )**

నర్సంపేట పట్టణంలోని ప్రతిష్టాత్మక డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ శ్రీ చింతల నరేందర్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను, విద్యారంగానికి ఆయన అందించిన అమూల్యమైన సేవలను స్మరించుకున్నారు. అనంతరం రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ చింతల నరేందర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 5**

గణపురం మండల కేంద్రంలో ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్, లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించి, గౌరవం, కృతజ్ఞతలను చాటుకున్నారు. ఉపాధ్యాయులే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే మార్గదర్శకులని వక్తలు పేర్కొన్నారు.వేడుకల్లో భాగంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించగా, పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠశాల పరిపాలనా సిబ్బంది పాత్రలను పోషించారు. విద్యార్థులు తరగతులను నిర్వహిస్తూ బోధనా బాధ్యతలను స్వీకరించడంతో పాటు, పరిపాలనా విధులను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వం, క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యత, నిర్ణయ సామర్థ్యం వంటి లక్షణాలను విద్యార్థులు అనుభవపూర్వకంగా నేర్చుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్. కృష్ణ, కరస్పాండెంట్ పి. శివశంకర్, డైరెక్టర్లు ఎల్. యాదగిరి, ఎస్. జగన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల కీలక పాత్రను వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల ఆశీస్సులు, విద్యార్థుల ఉత్సాహంతో పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

## వెల్మజాల జడ్పీ హైస్కూలులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మీడియా టుడే, సెప్టెంబరు05/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో శనివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపిపీసీ చైర్మన్ సౌజన్యంతో ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవితా శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, పాఠశాల చైర్మన్ బొడ్డుపల్లి రేణుక మరియు వికలాంగుల హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సింగారం రమేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరికీ పూలు మరియు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు మరియు అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి భారత దేశ చరిత్రను మార్చవచ్చని తెలిపారు.విద్య అన్నిటికి మూలం అని జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని అదే విధంగా బాగా చదివి విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు.

# విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయుల కీలక పాత్ర

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి -జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లో పాల్గొన్న కలెక్టర్**

**ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం**




**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్05**

విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమైనది, భారతదేశ మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ని స్మరించుకుంటూ ఉపాధ్యాయులందరికీ నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ (టీచర్స్ డే) శుభాకాంక్షలు తెలిపారు -- జిల్లా కలెక్టర్ మను చౌదరి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి వినోద్ కుమార్, వివిధ ఉపాధ్యాయ యూనియన్ సభ్యులు తో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న ప్రతి ఒక్కరూ తమ విజయంలో పాఠశాల ఉపాధ్యాయుల పాత్రను ఎంతో మరువలేనిదిగా భావిస్తారని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థుల కోణం నుండి ఆలోచించి పాఠాలు అర్థమయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఉపాధ్యాయులు నేర్చుకోవల్సిన అంశాలు విద్యార్థులకు నేర్పించవల్సిన అంశాలు పై చర్చిస్తూ విద్యార్థులో ఆత్మ విశ్వాసం, వ్యక్తిత్వ వికాసం పెంచడం, నిరంతర అభ్యాసము, విషయ పరిజ్ఞానన్ని తెలుసుకొనే జిజ్ఞాసను పెంచుకొనే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలన్నారు .పుస్తకాలు జ్ఞానాని ఇస్తాయి కానీ దాని ఎలా ఉపయోగించుకోవాలో నేర్పేది ఉపాధ్యాయులే, సమాజములో మంచి మనిషిగా ఎదగడానికి క్రమ శిక్షణ తో కూడిన విద్య , ఆచారణాత్మకమైన విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు నేర్పించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులని కోరారు. విద్యార్థులలో ఉన్న లోపాలను సరిధిద్ధి వారిలోని నైపుణ్యాని వెలికి తీసి సులభమైన పద్ధతిలో, అర్థమయే రీతిలో బోధన చేయాలన్నారు. విద్యార్థి విజయాన్ని మెచ్చుకొని సంతోషపడే గురువు అదే విద్యార్థి వైపల్యం చెందితే ధైర్యము నింపి మళ్ళీ ప్రయత్నించే విధముగా ప్రోత్సహించాలి. ప్రతి రోజు విద్యార్థులు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు దినపత్రికలు చదివించేలా చూడాలని తద్వారా విద్యార్థులో సామాజిక విలువలు పెంపొందుతాయని, భవిష్యత్తు లో పోటీ పరీక్షలకు ఉపయోగ పడతుందని అన్నారు. పాఠశాల వదిలి వెళ్ళిన తర్వాత కూడా మనతో నిలిచిపోయేదే నిజమైన చదువు. పాఠశాలలో నేర్చుకున్న విషయాలను విద్యార్థి తన జీవితంలో, సమాజంలో వర్తింపజేయగలిగితే ఉపాధ్యాయుని బాధ్యత సంపూర్ణంగా నెరవేరినట్లు అవుతుందని జిల్లాలో పని చేస్తున్న ఉపాధ్యాయుల అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మారుతున్న కాలానికి అనుగుణనంగా ఉపాధ్యాయులు ఆధునికరణను ఆకళింపు చేసుకుంటూ పాఠ్యప్రణాళిక లను రూపొందించుకొని విద్యార్థు లకు ఆదర్శమైన, ఆధునికరమైన విద్యను అందిస్తూ విద్య వ్యవస్థను పటిష్టం చేసుకుంటూ ముందుకు పోత్తున్నాము అని జిల్లా విద్య శాఖ అధికారి అన్నారు. దేశానికి కావలసిన బావితరాలను అందించడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరము జిల్లా్లో ఉత్తమ ఉపాధ్యాయులకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ శాలువ కప్పి ప్రశంస పత్రాలను అందచేస్తూ పూల మొక్కలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రూ.23 కోట్ల జీతం తీసుకుంటూ అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి

**చలో ఇందిరాపార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 05 న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెంటనే తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=) డిమాండ్ చేశారు.మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 15 జీహెచ్ఎంసీ డివిజన్లు, రెండు మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు, 17 మంది అధ్యక్షులతో కేఎల్ఆర్ జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష నేత హోదాలో ప్రజలు చెల్లించే పన్నుల నుంచి జీతభత్యాలు, ఇతర ప్రభుత్వ వసతులు పొందుతూ అసెంబ్లీకి హాజరు కాకపోవడం సరికాదన్నారు.చలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ కార్యక్రమాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రేపు ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చించని ప్రతిపక్ష నేతకు ఆ పదవిలో కొనసాగాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తూ, కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, చీూఖ×, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గంలో ర్యాలీలు, ప్రెస్‌మీట్లు, విజయోత్సవ సభలు నిర్వహించి ప్రభుత్వ ప్రజా పాలనను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అదే సమయంలో ప్రజల సమస్యలను కూడా తెలుసుకుని, ఏ పథకం అందడం లేదో, ఏ సమస్య పరిష్కారం కాలేదో, ఎక్కడ అధికారులు స్పందించడం లేదో గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల పట్ల ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తుంచుకోవాలని కేఎల్ఆర్ అన్నారు. పదవులు ప్రజల కోసం, అధికారం ప్రజల సేవ కోసం ఉపయోగించాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోని రాజకీయాలకు ప్రజాస్వామ్యంలో స్థానం ఉండకూడదని పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేయాలని, సోషల్ మీడియాలో కూడా వాస్తవాలను మాత్రమే ప్రచారం చేయాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండి ప్రజా సమస్యలు, ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి అంశాలపై చర్చ జరగాలని అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతోందన్నారు.నేడు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, తెలంగాణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ జూమ్ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ లెంట్ బాషా హై స్కూల్ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.




**పినపాక సెప్టెంబర్ 05(మీడియా టుడే )**

:భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్స్ లెంట్ బాషా హై స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలను అందజేసి చిరు జ్ఞాపికలతో సన్మానం చేసి తమ గౌరవాన్ని చాటుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రసంగాలు పలువురిని ఆకట్టుకు న్నాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. విద్యార్థి విజయానికి గురువే కారణమని, విద్యార్థులు విద్యాపరంగా ఉన్నత లక్ష్యాలను సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటినప్పుడు ఆ గురువుకు నిజమైన బహుమతి ఇచ్చిన వారవుతారని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. గురువుల పట్ల గౌరవం, తల్లిదండ్రుల పట్ల ప్రేమతో వ్యవహరిస్తూ మంచి పౌరులుగా ఎదగాలని, తాము చదువుకుంటున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని తెలిపారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు రంగురంగుల దుస్తుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, పాఠశాల డైరెక్టర్లు ఎండి యాకూబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర పాఠశాల ప్రిన్సిపల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా ఇన్వెస్టియేటర్ సెర్మని

**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 5**

జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్ర్యులం రెండవ బ్రాంచ్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మరియు ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు ఘనంగా జరిగాయి.. వివిధ విభాగాలలో కెప్టెన్ వైస్ కెప్టెన్ లుగా ఎన్నికైన విద్యార్థులను జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారిని వివిధ రంగాలలో నేర్పరులుగా చాలా మంచి పరిణామం.. వారి యొక్క క్రమశిక్షణను , చదువును సామాజిక స్పృహ లాంటివి నేర్పే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం మరియు బాల్యం నుండే వారిలో నాయకత్వ లక్షణాలు అలవర్చడం చాలా మంచి పరిణామం అని అందువలన విద్యార్థులలో బాధ్యత మరియు ప్రశ్నించే తత్వం సృజనాత్మకత పెరుగుతాయని ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థ కు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, హై స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు ,రెండవ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సారిక, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రదీప్, సీనియర్ ఉపాధ్యాయురాలు వనిత పి ఈ టి మమత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



# ప్రభుత్వ విప్ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు(ఎం) మండల నాయకులు



**మీడియా టుడే, సెప్టెంబరు 05/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మెుటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో, అలాగే కాటేపల్లి నుండి ఆలేరు వరకు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ నాయకులు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మెుటకొండూర్ సర్పంచ్ భూమాండ్ల జయమ్మ శ్రీనివాస్



**మీడియా టుడే, సెప్టెంబరు05/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో మార్నింగ్ వాక్ లో భాగంగా ఎన్నో ఏండ్ల కల మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలీ అనే సంకల్పంతో అన్ని పనులను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ప్రియతమ నాయకులు శనివారం రోజు కాటేపల్లి నుండి ఆలేరు వరకు 36 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వారికి పుష్పగుచ్ఛం అందజేసిన మోటకొండూరు టౌన్ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్,టౌన్ 12 వ వార్డు సభ్యులు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# చీకటాయపాలెం పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు




**తొర్రూర్,సెప్టెంబర్ 5 (మీడియా టుడే)** మండలంలోని చీకటయపాలెం గ్రామ ప్రాథమికఉన్నత పాఠశాలలో టీచర్స్ డే వేడుకలను ఆ పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులకు పూలదండలు,శాలువాతో సత్కరించి గురు శిష్యుల బంధం గురించి ఉపన్యాసాలిస్తూ విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూప్రతి విద్యార్థికి సెప్టెంబర్ 5వ తేదీ చాలా ముఖ్యమైన రోజు అని,ఆరోజే ఉపాధ్యాయ దినోత్సవం కాబట్టి టీచర్స్ డే సందర్భంగా విద్యార్థులు టీచర్లకు చిరు కానుకలను అందించి గౌరవించుకుంటారు. తమ గురువుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటిచెప్పుకుంటారు. అందుకే మన భారతదేశంలో టీచర్స్ డేకి చాలా ప్రాధాన్యత ఉంటుంది.పాఠశాలలోని ప్రతి విద్యార్థిని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మాపై ఉంటుందని,ఈ వృత్తిలో రాణించడం అంత తేలికైన విషయం కాదు. విద్యార్థుల్లో భయాలను పోగొట్టి, ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టాలి. జ్ఞానాన్నే కాదు విలువలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని వారికి అందించాలి. అదే సమయంలో విద్యార్థులకు క్రమ శిక్షణను అలవాటు చేయాలి. అంతటి బాధ్యతను మా భుజాలపై మోస్తున్నామని, అందుకే గురువులు అంటే సమాజంలో ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని అన్నారు. అలాంటి వ్యక్తులను ఏడాదికోసారి తరగతి గదుల్లో గౌరవించుకునే అవకాశం టీచర్స్ డే రోజు ప్రతి విద్యార్థికి దక్కుతుంది. నిజానికి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్మరించుకుంటూ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటాం. ఉపాధ్యాయ దినోత్సం అనగానే విద్యార్థులకు మొదట గుర్తుకు రావాల్సిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులు కచ్చితంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి తెలుసుకోవాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపకుడు, దౌత్యవేత్త, మేధావి, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన వ్యక్తి. 1952 నుంచి 1962 మధ్య ఉపరాష్ట్రపతిగా, 1962 నుంచి 1967 వరకు రాష్ట్రపతిగా ఆయన పనిచేశారని తెలిపారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888వ సంవత్సరంలో తమిళనాడులోని ఓ మధ్యతరగతి కుటుంబంలో పుట్టారు. మద్రాస్ యూనివర్సిటీలో ఎంఏ (ఫిలాసఫీ) వరకు చదువుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత భారతీయ తత్వశాస్త్రంపై అనేక రచనలు చేశారు. ఎన్నో వ్యాసాలు రాశారు. దాంతో ఆయనెంతో పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకున్నారు. ఒక టీచర్‌గా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అందుకే విద్యార్థులు అతనిని అమితంగా అభిమానించారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంటే ఎంత అభిమానం ఉండేదంటే దానిని మనం మాటల్లో చెప్పలేం, రాధాకృష్ణన్‌కొంతకాలంపాటు మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. అయితే ఆ కాలేజ్ నుంచి ఆయన బదిలీ అయ్యారు. ఆ సమయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారికి విద్యార్థులు మరిచిపోలేని విధంగా వీడ్కోలు తెలియజేశారు. మొదట ఓ గుర్రంపై ఆయన్ని ఊరేగించాలనుకున్నారు. దానికి సర్వేపల్లిని బలవంతంగా ఒప్పించారు. అయితే ఆ సమయానికి గుర్రం కనిపించలేదు. ఆ గుర్రం ఏటో వెళ్లిపోయింది. అప్పుడు విద్యార్థులు తమ భుజాలపై రాధాకృష్ణన్‌ని ఊరేగింపుగా రైల్వే స్టేషన్ వరకు తీసుకెళ్లారు. అంతగా విద్యార్థులు సర్వేపల్లిని ఇష్టపడ్డారు. ఒక గురువుగా విద్యార్థుల పట్ల ఆయన అంతే ప్రేమతో ఉండేవారు. అందుకే సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజైన సెప్టెంబర్ 05వ తేదీన విద్యార్థులు టీచర్స్ డేగా నిర్వహించుకుంటారు అని టీచర్స్ డే యొక్క గొప్పతనం గురించి మరియు సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో పెట్రేగిపోతున్న రౌడీలు

**కొనసాగుతున్న హత్య పరంపర - బెల్ట్ షాపులను అరికట్టే నాధుడే లేడు... మద్యం మత్తులో వృద్ధులు, దాడులకు తెగబడుతున్న మందుబాబులు**

**విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, - కేసులు నమోదైనప్పటికి ఆగని గంజాయి దందా**

**తాజాగా మామునూరు ఏరియాలో హత్య సంఘటనతో కలకలం -భయాందోళనలో ప్రజలు**



**వరంగల్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే):** వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోజురోజుకు రౌడీలు పెట్రేగిపోతున్నారు. కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రౌడీల ఆగడాలు, వరుస హత్యలతో ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారు. ఏకంగా పోలీస్ కానిస్టేబుళ్ల పైనే దాడులకు దిగబడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ఒక్కో పోలీస్ స్టేషన్లో ఒక్క సీఐ నియామకం ఉండేది. కానీ ఇద్దరిని నియమించినప్పటికీ ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు మాత్రం ఏ మాత్రం తగ్గడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు మారుతున్నా. పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.బెల్ట్ షాపులే కేంద్రంగా నేరాలు: కమిషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు నేరాలకు అడ్డాగా మారాయి. అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో మద్యం మత్తులో వృద్ధులు, మహిళలపై దాడులకు, హత్యలకు తెగబడుతున్నారు. రాత్రిళ్ళు అయితే చాలు మందుబాబుల వీరంగంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారు.ఆగని గంజాయి దందా:మరోవైపు గంజాయి అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసులు కేసులు నమోదు చేస్తున్నా, దందా మాత్రం ఆగడం లేదు. యువత గంజాయికి బానిసలై, చిన్న చిన్న కారణాలకే హత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి .మామునూరు హత్యతో కలకలం:తాజాగా మామునూరు నాయుడు పెట్రోల్ పంపు ఏరియాలో జరిగిన హత్య సంఘటన నేరాలకు పాల్పడేవారు పోలీస్ వ్యవస్థ ఒకటి ఉంటుందనే భయం లేకుండా దారుణాలకు ఒడిగడుగుతున్నారు. చిన్నపాటి కారణాలకే ఒకరిపై ఒకరు దాడులకు హత్యలకు పాల్పడుతుండడం శాంతి భద్రతల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. ఈ ఘటనతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి : కమిషనరేట్ పరిధిలో జరుగుతున్న వరుసగా సంఘటనలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ జరిపి నేరాలు జరగకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నేరాలకు కారణమవుతున్న బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టి, బైండోవర్ చేయాలని, గంజాయి సరఫరా చేసే ముఠాలను కఠినంగా శిక్షించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళ పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయండి

**కాచారం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ**

**మీడియా టుడే, సెప్టెంబరు05/ ఆలేరు ఆర్సీ ఎన్ ఆర్ ఆర్:** మంచిర్యాలలో సెప్టెంబర్ 8,9 తేదీల్లో జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయాలని యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షేమ స్థితిని ఎదుర్కొంటుందని దీని అంతటికి కారణం భారత పాలకవర్గాలు అనుసరిస్తున్న రైతంగ వ్యతిరేక విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలే కారణమని ఆయన అన్నారు. భారత ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటాల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే కార్యచరణ ఇంతవరకు చేపట్టకపోవడం రైతన్న యేడల వారికున్న చిత్తశుద్ధి తెలియజేస్తుంది. అనేక సామ్రాజ్యవాద దేశాలతో పాలకవర్గాలు చేసుకుంటున్న అసమాన ఒప్పందాలు మూలంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావట్లేదని, లేదా కనీసం మద్దతు ధర రావట్లేదు దీనంతటికీ కారణం భారత ప్రభుత్వం, 32 దేశాలతో కుదిరించుకున్న ఒప్పందాలు, ముఖ్యంగా అమెరికాతో కుదిరించుకున్న ఒప్పందాలు, రైతంగానికి గుదిబండగా మారబోతున్నాయి. తక్షణం ఈ అసమాన ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బహుళ జాతి కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న విత్తనాలు వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది.నకిలీ విత్తనాలు, అవే కాకుండా పర్మిషన్ లేకుండా కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతోంది దీని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. రాబోయే మహాసభలలో భారత రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని బలమైన రైతు కూలీ ఉద్యమాన్ని నిర్మించి పాలకుల తప్పుడు విధానాలకు




వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బర్మా బాబు, సంఘం అధ్యక్షులు గ్యార నరసింహులు , సుంచు రాములు, సుంచు ఆంజనేయులు, గ్యార మాతయ్య, వంగపల్లి మహంకాళి బీబీనగరం నరసయ్య, బర్మా మల్లయ్య, ఐలయ్య, మహేందర్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# చలో ఇందిరా పార్క్

**ఇందిరా పార్క్ ధర్నాలో పాల్గొన్న మోత్కూరు మండల బీజేపీ నాయకులు**




**మీడియా టుడే, సెప్టెంబరు05/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** కాంగ్రెస్ నిర్ణయం భూ యజమానుల పాలిట పెనుశాపం! 22-ఏ ఆంక్షల పేరుతో ప్రజల సొంత భూములను అమ్ముకోలేని పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం దారుణమని మోత్కూరు మండల బీజేపీ నాయకులు మండిపడ్డారు. అవసరాలకు ఉపయోగపడాల్సిన సొంత భూమిని విక్రయించుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇది ప్రజా పాలనా? లేక ప్రజల హక్కులపై ఆంక్షలా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజల భూములకు విముక్తి కల్పించాల్సిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా మరింత జటిలం చేస్తోందని విమర్శించారు. 22-ఏ సమస్యను తక్షణమే పరిష్కరించి భూ యజమానులకు హక్కులు కల్పించాలి. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మోత్కూరు మండల బీజేపీ అధ్యక్షులు గుధే మధుసూదన్ యాదవ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కొంపెల్లి గణేష్, పనకబండ గ్రామ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల పార్టీ ఉపాధ్యక్షులు లేలెల బాలనరసింహ, గుంటి సతీష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు భీముడి తిరుమల రెడ్డి, బీజేపీ నాయకులు నల్లపోగుల వెంకన్న, కడమంచి సైదులు, ముక్కముల గణేష్, లోతుకుంట ధర్మ, రాధారపు చెందు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావానికి తోడుగా
# విద్యుత్ కోతలతో వరిపంటకు నీటి పారుదలలో సమస్యలు

**చేతికి అందివచ్చే సమయంలో నీటిలభ్యతలో అసౌకర్యాలు -24గంటల విద్యుత్ లేక రైతుల ఇబ్బందులు**

**ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పాయిస్తున్న రైతు మహేందర్ రెడ్డి**



**మీడియా టుడే, సెప్టెంబరు05/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బోరుబావులలో నీళ్లు తగ్గిపోవడం,విద్యుత్ లోవోల్టేజ్ వల్ల, విద్యుత్ కోతల వలన, వర్షాలు కురవక పోవడం వల్ల చేతికి అందివచ్చే సమయంలో నీళ్లు లేకపోవడంతో ట్యాంకర్లతో వరిపంటకు నీటిని పోయిస్తున్న రైతు తిమ్మాపురం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ తుమ్మల మహేందర్ రెడ్డి. కనీసం రోజుకు 40-50 ట్యాంకర్ల నీటిని పోయిస్తున్నను అని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనతో తెలిపారు.భుమిలో నీటి లెవల్ తగ్గిపోయింది. వ్యవసాయానికి ఇచ్చే 24 గంటల విద్యుత్ను 12గంటలకు తగ్గించారు,ఆ12 గంటల్లో వచ్చే విద్యుత్కు కోతలు విధించటం వలన, వచ్చినప్పటికీ విద్యుత్ లోవోల్టేజ్ వలన మోటార్లు సక్రమంగా నడవలేకపోవడం వలన వరికి నీరు సరిపోవడం లేనందున ట్యాంకర్లతో నీటిని వరిపంటకు తడపడం జరుగుతుందని అన్నారు. అయినను సరిపడా నీటిని అందించలేక పోతున్నామనీ బాధతో పత్రికల వారికి తెలిపారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకోవడమే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని రైతు మహేందర్ రెడ్డి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# ఆచార్య కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వాలి

## తెలంగాణ ఉద్యమ బిడ్డకు సముచిత గౌరవం దక్కాలి

## దొమ్మాటి కిరణ్ కుమార్ రావు





**ఉప్పల్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆచార్య ఎం. కోదండరాంకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కల్పించాలని జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మాజీ కన్వీనర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మీడియా కన్వీనర్ దొమ్మాటి కిరణ్ కుమార్ రావు కోరారు. తెలంగాణ ఉద్యమ బిడ్డగా ప్రజల ఆకాంక్షల కోసం పోరాడిన కోదండరాంకు సముచిత గౌరవం దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఆచార్య ఎం. కోదండరాం 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం హబ్సిగూడలోని ఆయన నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు ఆధ్వర్యంలో కోదండరాంను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర మీడియా సహ కన్వీనర్ కీర్తి శ్రీనివాస్, దాసారం శ్రీనివాస్, దయానంద్, జగన్ యాదవ్, జ్యోతి రెడ్డి, శ్యామల, శివకుమార్ నేత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బోధనతో ఎందరికో మార్గదర్శి

## మూసా మొహమ్మద్‌కు ఘన సన్మానం

## టీచర్స్ డే సందర్భంగా ఆదర్శ గురువుకు శాలువాతో సత్కారం

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 5(మీడియా టుడే న్యూస్ )**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, నర్సంపేటలో లెక్చరర్ మూసా మొహమ్మద్‌ను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సత్కరించారు.గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా బోధన అందిస్తూ, విద్యతో పాటు సామాజిక విలువలపై అవగాహన కల్పిస్తూ మూసా మొహమ్మద్ సేవలందిస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందించడంతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించేందుకు ప్రోత్సాహం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.అలాగే పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, ఖాళీ సమయాల్లో విద్యార్థులకు ఉచిత బోధన అందిస్తూ ఎంతో మందికి మార్గదర్శకులుగా నిలిచారు. ఆయన బోధన, ప్రోత్సాహంతో ఎందరో విద్యార్థులు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుగా ఎదిగారని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.ఆయన విద్యా, సామాజిక సేవలను గుర్తిస్తూ టీచర్స్ డే సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొని తమ అభిమాన గురువుకు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి జూపల్లి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా: బాసర :(మీడియా టుడే) సెప్టెంబర్ 05, 2026**



జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం బాసరలో పర్యటించి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో, పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శనివారం బాసరలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం, గోదావరి నది పరిసర ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాల షెడ్యూల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పార్కింగ్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం భైంసా తహసీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తనిఖీ చేశారు. నోటీసుల జారీ, తదుపరి ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వారి సందేహాలను అడిగి తెలుసుకుని నివృత్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ఈఈలు అనిల్, సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, బాసర ఆలయ ఈఓ అంజనా దేవి, తహసీల్దార్లు పవన్ చంద్ర, శశి భూషణ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం

**మీడియా టుడే,సెప్టెంబరు 05/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటోకు పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, నృత్య ప్రదర్శన, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.ప్రిన్సిపాల్ రఘు అఖిల మాట్లాడుతూ, ఉపాధ్యాయులు పిల్లలకు మార్కులు కాదు, నమ్మకం ఇస్తారని అన్నారు. ప్రతి విజయం వెనుక ఒక ఉపాధ్యాయుల కష్టం ఉంటుందని చెప్పారు. చదువతో పాటు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ నేర్పడమే స్కూల్ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్లు,సిబ్బంది, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలన్నీ అర్హులకు పక్కాగా అందాలి




నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 05, 2026

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అన్ని క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ అందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ప్రతి ఒక్క పథకం అర్హులైన ప్రతి వ్యక్తికి చేరే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పథకాల అమలులో ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, సిపిఓ గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, వ్యవసాయ అధికారి సుజాత, హార్టికల్చర్ అధికారి రమణ, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ అధికారి వినూత్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం

## -ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలి పోలీస్ కమిషనర్ వెల్లడి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 5 :**



ఆర్మూర్ పట్టణం గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఆర్మూర్ క్షత్రియ ఫంక్షన్ హాల్ యందు నిర్వహించారు. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ భద్రతా ఏర్పాట్లు శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన, సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరికి ఐక్యం చేసే కార్యక్రమమని ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు, పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు, సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు, సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు, వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని, ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞన్ మాల్వియా, ఐ.ఏ.ఎస్, ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర రెడ్డి , ఏ.సీ.పి ట్రాఫిక్ మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోని లహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటిపల్లి వెంకట్ రెడ్డి, ఆర్మూర్ ఎస్సై రజనీకాంత్, బాల్కొండ ఎస్సై శైలందర్, మెండోరా ఎస్సై సుహాసిని, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు మరియు సార్వజని గణేష్ మండలి సభ్యులు, గణేష్ మండలి నిర్వాహకులు, ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అప్పయ్యపల్లి భూ రీ -సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 5**

గణపురం మండలం అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ శివారులోని తూపురం వద్ద జరుగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే అధికారులు, సిబ్బందితో మాట్లాడిన కలెక్టర్ రీ-సర్వే పనుల పురోగతిని, అనుసరిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. అనంతరం రైతులను సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు.భూ రీ-సర్వేను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రీ సర్వే కోసం ఎంపిక చేసిన 70 గ్రామాలలో సర్వే చేపట్టాల్సి ఉండగా ఇప్పటి వరకు 12 గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్నదని, మిగిలిన గ్రామాల్లో కూడా సర్వే చేపట్టాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ల భద్రతకు అవసరమైన గమ్ షూస్, ఇతర రక్షణ పరికరాలను కొనుగోలు చేయాలని ఆదేశించారు.అలాగే రోవర్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలను సమర్థవంతంగా వినియోగిస్తూ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గణపురం మండలంలో 6 గ్రామాలను రీ సర్వే కోసం ఎంపిక చేయగా ప్రస్తుతం 3 గ్రామాల్లో రీ సర్వే జరుగుతుందని తెలిపారు. భూ రీ-సర్వే అనంతరం ప్రతి రైతుకు వారి భూమికి సంబంధించిన స్పష్టమైన భూధార్ సంఖ్య, భూ మ్యాపులు అందుతాయని, దీనివల్ల భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారడంతో పాటు భూ వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలు తరువాత భూములు రీ సర్వే జరుగుతున్నదని, రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ రాజేస్వర రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.అప్పయ్యపల్లి రైతు కొప్పుల యాకయ్య మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం గతంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ భూ రీ-సర్వే ప్రక్రియతో అధికారులే తమ గ్రామాలకు, తమ భూముల వద్దకు వచ్చి సర్వే నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అప్పయ్యపల్లి గ్రామపంచాయతీ శివారు పరిధిలోని తూపురం వద్ద జరుగుతున్న డిజిటల్ భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా రైతు యాకయ్య తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గతంలో మా భూములకు సంబంధించిన సమస్యలు, భూ రికార్డుల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటి పరిష్కారం కోసం రెవెన్యూ అధికారుల కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు పరిస్థితి మారిందని, అధికారులే మా గ్రామానికి వచ్చి, మా భూముల వద్దే సర్వే చేస్తున్నారని తెలిపారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూముల కొలతలు చేపట్టడం, భూ వివరాలను డిజిటల్‌గా నమోదు చేయడం వల్ల భూ రికార్డుల్లో స్పష్టత ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి రైతు భూమికి సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలు కచ్చితంగా నమోదైతే భవిష్యత్తులో భూ తగాదాలు తగ్గడంతో పాటు భూములకు సంబంధించిన సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అధికారుల వద్దకు మేము వెళ్లడం కాకుండా.. అధికారులే మా వద్దకు వచ్చి మా భూములను పరిశీలించి సర్వే చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరమని, మా భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా నమోదై, భూధార్ సంఖ్య, మ్యాప్ అందితే భవిష్యత్తులో మాకు మరింత భరోసా ఉంటుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ రీ-సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని యాకయ్య మరికొందరు పేర్కొన్నారు.డిజిటల్ భూ రీ-సర్వే ద్వారా భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత, కచ్చితత్వం పెరగడంతో పాటు రైతులకు తమ భూములపై స్పష్టమైన హక్కులు, వివరాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. రైతుల వద్దకే వచ్చి సర్వే నిర్వహిస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంతకాలం భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన మాకు, ఇప్పుడు అధికారులు మా వద్దకు వచ్చి భూములను సర్వే చేయడం నిజంగా ఆనందంగా ఉంది. ఈ విధానం కొనసాగితే రైతులకు ఎంతో సమయం, శ్రమ ఆదా అవుతుందని కొప్పుల యాకయ్య సంతోషం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టు నేత, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్రీ అనిల్ రెడ్డి గారిని పరామర్శించిన పినపాక సత్యమేవ జయతే బృందం




**పినపాక సెప్టెంబర్ 05(మీడియా టుడే )**
:భద్రాచలం టీవీ9 రిపోర్టర్ కర్రీ అనిల్ రెడ్డి గారి సతీమణి సరళ రెడ్డి గారు ఇటీవల అనారోగ్యంతో మరణించిన మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈరోజు వారి నివాసానికి పినపాక సత్యమేవ జయతే అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, గౌరవ అధ్యక్షులు నిట్ట వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు నిమ్మ లింగారెడ్డి వెళ్లి పరామర్శించారు.అనంతరం సరళ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జర్నలిస్టుల జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బత్తుల గణేష్ నియామకం

### - ఉత్తర్వులు జారీ చేసిన చైర్మన్ తోగరి కరుణాకర్

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 05: రామన్నపేట,ప్రతినిధి**



తెలంగాణ జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల గణేష్ నియామకమయ్యారు. జెఏసి చైర్మన్ తొగరి కరుణాకర్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా నల్గొండ జిల్లా, రామన్నపేట కి చెందిన సంచలనం జాతీయ వార్త పత్రిక చీఫ్ ఎడిటర్ బత్తుల గణేష్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గణేష్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాపై విశ్వాసం ఉంచి, ఎంతో బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు తొగరి కరుణాకర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ,తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం,హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్ లు, క్లబ్ లు, అసోసియేషన్ లు అన్ని వర్గాల జర్నలిస్ట్ మిత్రులను కలుపుకుని నిరంతరాయంగా కృషి చేస్తూ,జెఏసి ఆశయాలు నెరవేరే వరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ,రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీల బలోపేతానికి నా వంతు సహకారం అందిస్తాననీ తెలిపారు.

## త్రిపురారం చెరువును నింపేందుకు కాలువ పనులు

### రైతుల సహకారం కోరిన మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి



త్రిపురారం: సెప్టెంబర్ 5 **మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**
నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని పలు గ్రామాల్లో చెరువులను నీటితో నింపుతున్న నేపథ్యంలో త్రిపురారం గ్రామ చెరువును కూడా నీటితో నింపేందుకు చర్యలు చేపట్టారు. గ్రామ చెరువుకు ప్రత్యేక కాలువ లేకపోవడంతో బెజ్జికల్ కాలువ నుంచి పంట కాలువ ద్వారా నీటిని మళ్లించి చెరువును నింపేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.ఈ మేరకు కాలువకు అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించి నీటి ప్రవాహానికి మార్గం సుగమం చేసేందుకు జేసీబీ సహాయంతో పనులు చేపట్టారు. మరో మూడు రోజుల్లో నాగార్జునసాగర్ ఎడమ కాలువ బంద్ అయ్యే అవకాశం ఉన్నందున పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.కాలువ వెంబడి ఉన్న రైతులు, చెరువు పరిసర ప్రాంతాల రైతులు అందుబాటులో ఉండి జేసీబీ, ఎన్ఎస్పీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెరువులో నీరు చేరడం వల్ల గ్రామంలో భూగర్భ జలాలు మెరుగుపడటంతో పాటు పశువులకు తాగునీటి సౌకర్యం కలుగుతుందని తెలిపారు.త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 1వ వార్డు మెంబర్ చింతకాయల యాదయ్య, 10వ వార్డు మెంబర్ నలగంటి శివయ్య తదితరులు పాల్గొని కాలువలకు అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించే పనుల్లో సహకరిస్తున్నారు. గ్రామ చెరువును నీటితో నింపేందుకు రైతులు, గ్రామస్తులు సహకరించాలని వారు కోరారు.

## గురువుల సేవలు మరువలేనివి

**త్రిపురారం సెప్టెంబర్ 5**
**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**




ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి గురుపూజోత్సవం (ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా ఎంపీపీస్‌లో ఉపాధ్యాయులను మాజీ ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను నేర్పిస్తూ, జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు మార్గనిర్దేశం చేస్తున్న గురువుల సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అనుముల నాగమణి పాపిరెడ్డి (ఉపసర్పంచ్), మజ్జిగపు శ్రీనివాస్ రెడ్డి (బంక్), 6వ మెంబర్ కుంచం శ్రీకాంత్, డీలర్ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయులే సమసమాజ నిర్మాతలు

### విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ.. సన్మార్గంలో నడిపించాలి

### ఏఐ యుగంలో ప్రాక్టికల్ నాలెడ్జ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 05, 2026**
విద్యార్థులకు జ్ఞానం, నైపుణ్యంతో పాటు జీవితాన్ని ఎదుర్కొనే శక్తిని అందించి, వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. ఉపాధ్యాయులే సమసమాజ నిర్మాతలని పేర్కొన్నారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, మంచి మార్గంలో పయనించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందేమాతరం, తెలంగాణ రాష్ట్ర గీతాలను ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాల్లోని అంశాలను చదివి పరీక్షల్లో మార్కులు సాధించడానికే పరిమితం కాకుండా, తాము నేర్చుకున్న విషయాలను వాస్తవ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థల అభివృద్ధికి నైపుణ్యం కలిగిన మానవ వనరులే ప్రధాన కారణమని, అలాంటి నైపుణ్యాలకు పునాది వేసేది ఉపాధ్యాయుల బోధన, మార్గదర్శకత్వమేనని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. వివిధ అంశాలు, సబ్జెక్టులపై ఆసక్తి పెరిగేలా పుస్తకాలు, విజ్ఞాన వనరులను చదివేలా వారిని ప్రోత్సహించాలన్నారు. సమాజంపై అవగాహన, శోధనాత్మక దృక్పథం, అభ్యసన సామర్థ్యం, ఆచరణాత్మక ఆలోచనలను విద్యార్థుల్లో పెంపొందించేలా బోధన సాగాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా మంచి మార్గంలో పయనించేలా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రోత్సహిస్తూ, అవసరమైన సమయంలో మార్గనిర్దేశం చేయాలన్నారు. విద్య ద్వారా సమాజంలోని చీకట్లను తొలగించి, జ్ఞానదీపాన్ని వెలిగించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఈ ఏడాది గణనీయంగా విద్యార్థుల నమోదు పెరగడం, పరీక్ష ఫలితాల్లో మంచి పురోగతి సాధించడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే అంకితభావంతో పనిచేసి జిల్లాను విద్యారంగంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.అనంతరం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, డీఆర్వో రమేష్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి పరశురామ్, బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, దయానంద్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ద్రోణాచార్యుల్లా.. అర్జునులను తీర్చిదిద్దాలి

### గనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.-15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ఖానాపూర్,మండలం సెప్టెంబరు 05:మీడియా టుడే .**
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎంపీడీవో అద్వైత అన్నారు. ద్రోణాచార్యుడు అర్జునుడిలోని ప్రతిభను గుర్తించి అతడిని మహావిలుకాడిగా తీర్చిదిద్దినట్లే.. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి వెలికితీసి అర్జునుల వంటి ఉత్తమ శిష్యులను తీర్చిదిద్దాలని సూచించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవం, మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, భావితరాల భవిష్యత్తును నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని అలవర్చాలని సూచించారు.

**సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు**
ఎంఆర్వో రమేష్ మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి విద్య మూలస్తంభమని, విద్యను అందించే ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని కొనియాడారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినంద నీయమన్నారు. ఎంఈవో వెంకట్రామ్ మాట్లాడుతూ.. మండలంలో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు, ప్రధానోపా ధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ద్వారా మిగిలిన వారిలోనూ మరింత స్ఫూర్తి, ఉత్సాహం కలుగుతుందన్నారు.

**15 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**



ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో విశిష్ట సేవలందించిన 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి.

# ఎక్సలెంట్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### - ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారిన పదో తరగతి విద్యార్థులు




**మణుగూరు ,సెప్టెంబర్ 5(మీడియా టుడే):**
మణుగూరులోని స్థానిక ఎక్సలెంట్ పైలట్ కాలనీ క్యాంపస్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, తరగతి గదుల్లో విద్యార్థులకు చక్కగా బోధిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయుల పాత్రను ప్రత్యక్షంగా అనుభవించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.డి. షరీఫ్ మాట్లాడుతూ, అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రభావవంతమైనదని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు కేవలం విద్యను అందించడమే కాకుండా, వారిలో విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమని తెలిపారు.ఎక్సలెంట్ విద్యాసంస్థల అభివృద్ధిలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. దివంగత ఖాదర్ సార్‌ను ఈ సందర్భంగా స్మరించుకుంటూ, మణుగూరు ప్రాంతంలో విద్యా వ్యాప్తి కోసం, విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. విద్యారంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఆయన చివరి క్షణం వరకు చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఖాదర్ సార్ ఆశయాలను కొనసాగిస్తూ, ఆయన కలలు కన్న విద్యా ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని షరీఫ్ కోరారు. ఎక్సలెంట్ విద్యాసంస్థలను అన్ని విధాలుగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వెంకట్, శారద, చిత్ర తదితరులతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం

### -మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మచ్చర్ల సాగర్




మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 5 నందిపేట్ మండలం తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ప్రత్యేకంగా నందిపేట్ మండలంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తూ కేంద్ర రాష్ట్ర యూరియా యాప్ విధానం వల్ల పెనంలో నుంచి పడిన విధంగా రైతుల పరిస్థితి, నందిపేట్ మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాయడం బాధాకరమని ఈ దుష్ట కాంగ్రెస్ పాలనలో రైతులు విత్తనాల కోసం యూరియా కోసం కాంప్లెక్స్ ఎరువుల కోసం కొనుగోలు కేంద్రాల కోసం రైతుబంధు కోసం రైతు బీమా కోసం బోనస్ కోసం ఎదురుచూసి ఎదురుచూసి మానసిక వేదన అనుభవిస్తున్నారని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డ చరిత్ర లేదని రైతులను ఇంతగా ఇబ్బంది పెడుతూ వారిని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్ తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను తీర్చడానికి వెంటనే గుత్తి ఎత్తిపోతల పంపులు ప్రారంభించి వాటి ద్వారా నీటిని అందించాలని లేకపోతే భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని మీరు ప్రారంభించిన పక్షంలో మేము ప్రారంభిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గురువు చూపిన మార్గమే మన విజయానికి తొలి మెట్టు

**మీడియా టుడే, సెప్టెంబరు05/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజు మండల కేంద్రం మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో అనిర్వచనీయమైన పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక వందనాలు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జన్నాయికోడే నగేష్.

## హత్య కేసు.. పరారీలో ఉన్న నలుగురు నిందితులు అరెస్ట్

**- నలుగురిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన పోలీసులు.**

**మణుగూరు ,సెప్టెంబర్ 5(మీడియా టుడే):**
మణుగూరు నేతాజీ గ్రౌండ్‌లో జరిగిన శివ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు.శివరాత్రి సాంబశివరావు, పూనెం నాగేంద్రబాబు, చాబోతుల యేసు, వల్లపు మల్లికార్జున్‌లను పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుంచి ఒక మోటార్‌సైకిల్, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు మణుగూరు పోలీసులు తెలిపారు. అనంతరం నలుగురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.దీంతో శివ హత్య కేసులో గతంలో అరెస్టు చేసిన 23 మందితో పాటు పరారీలో ఉన్న ఈ నలుగురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లయింది. కేసు దర్యాప్తులో భాగంగా నిందితులపై తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.

## సీఎం సభ నేపథ్యంలో బీజేపీ నేతల అరెస్టు

**ప్రజల తరపున ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా? - బీజేపీ నేతల ఆగ్రహం**

**ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**




**త్రిపురారం: సెప్టెంబర్ 5**
**మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో )**
నకిరేకల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను అడ్డుకుంటారనే అనుమానంతో త్రిపురారం మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు.అరెస్టయిన వారిలో బీజేపీ త్రిపురారం మండల అధ్యక్షుడు రెమడాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్, మండల ఉపాధ్యక్షుడు మేకల మధు, మండల యువమోర్చా అధ్యక్షుడు మామిడి మహేష్ ఉన్నారు.ఈ అరెస్టులపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించే గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం నిరంకుశ వైఖరిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు.ప్రజల సమస్యల కోసం తాము ప్రజాస్వామ్య పద్ధతిలోనే పోరాటం చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. తక్షణమే అరెస్టులను నిలిపివేసి, రాజకీయ నాయకుల ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా సాగర్ ఎడమ కాలువకు చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.రైతుల పంటలకు నీరందించి వారి కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## డి ఆర్ డి ఓ ప్రత్యేక సమావేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 05:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలంలో డిఆర్ డి ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం నందు వారు తెలియ జేసిన విషయాలు జలసిరి పనులలో లేబర్ రిపోర్టు అధికంగా ఉండేలా చూసుకోవాలని మరియు ముఖ్యంగా ఫారంపాండు పనులకు సంబంధించి ఎక్కువగా జరిగేలా చేయాలని గ్రామపంచాయతీకి 40- 60 లేబర్ రిపోర్ట్ లు ఉండే విధంగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీఓ,ఎపిఓ,టిఏ పాల్గొన్నారు.

## స్ట్రోక్ బాధితురాలికి విజయవంతంగా థ్రాంబోలైసిస్



**మిర్యాలగూడ: సెప్టెంబర్ 5 మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో )**
శ్రీ వేద మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో 65 ఏళ్ల మహిళకు సకాలంలో థ్రాంబోలైసిస్ చికిత్స అందించి విజయవంతంగా కోలుకునేలా చేశారు. అకస్మాత్తుగా ఎడమ చేయి, కాలులో బలహీనతతో పాటు మాట తడబడటంతో కుటుంబ సభ్యులు ఆమెను అత్యవసరంగా ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షలు నిర్వహించి, స్ట్రోక్ ప్రారంభమైన సమయాన్ని పరిగణనలోకి తీసుకుని గోల్డెన్ అవర్‌లో థ్రాంబోలైసిస్ చికిత్స అందించారు. చికిత్స అనంతరం రోగిలో బలహీనత, మాట సంబంధిత సమస్యల్లో గణనీయమైన మెరుగుదల కనిపించినట్లు వైద్యులు తెలిపారు.స్ట్రోక్‌లో ప్రతి నిమిషం కీలకమని, ముఖం వంగడం, చేయి లేదా కాలులో అకస్మాత్తుగా బలహీనత, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని వైద్యులు సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**




వెయ్యి రోజుల ప్రజా పాలనలో తెలంగాణ అభివృద్ధి సంక్షేమంలో సరికొత్త అధ్యాయంప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుజయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.హనుమాన్ టెంపుల్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన ఈ విజయోత్సవ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వెయ్యి రోజుల ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రజల అవసరాలను గుర్తించి, ప్రజల జీవితాల్లో ప్రత్యక్షంగా మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, రైతు సంక్షేమ కార్యక్రమాలతో రైతులకు అండగా నిలుస్తున్నామని, రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు మహిళలు, పేద మధ్యతరగతి కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం కల్పిస్తున్నాయని అన్నారు.అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పేదలకు గృహ భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.విద్యా రంగంలో కూడా ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, కాస్మోటిక్ ఛార్జీలు, డైట్ ఛార్జీల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు.పేద విద్యార్థి కూడా నాణ్యమైన విద్యను పొందాలి. విద్య ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి. అదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే అన్నారు.యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ఆరోగ్య రంగంలో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడం, పేదలకు మెరుగైన వైద్యం అందించడం, ఆరోగ్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.భూపాలపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతభూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి నేను నిరంతరం కృషి చేస్తున్నాను. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం అని అన్నారు.జిల్లా కేంద్రంగా భూపాలపల్లిని మరింత అభివృద్ధి చేయడానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు.భూపాలపల్లి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తాను అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వంగత ప్రభుత్వ కాలంలో ప్రజల సమస్యలు పట్టించుకోలేదని వి...

## శివార్ వెంకటాపూర్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**బొడ్రాయికి జలాభిషేకంతో ఘనంగా ప్రారంభం**

**గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన గ్రామస్తులు**

**పసుపు కుంకుమలతో బోనమెత్తిన మహిళలు**

**గ్రామ సుభిక్షం కోసం అమ్మవార్లకు మొక్కులు**

**గ్రామ సుభిక్షానికి అమ్మవారి దీవెనలు కావాలి**

**మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్**



**మర్కూక్ సెప్టెంబర్ 05మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో బోనాల వేడుకలు అత్యంత వైభవపేతగా నిర్వహించారు. గ్రామస్తులు గ్రామ దేవతలకు పెద్దమ్మ పోచమ్మ ముత్యాలమ్మ లకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ముందుగా గ్రామ వహిళలు బొడ్రాయి కి జాలాభిషేకం చేశారు.
శివార్ వెంకటాపూర్ గ్రామ మందు శుభవేళలోగ్రామ దేవతలకు బోనాలతో మొక్కులు చెల్లించే వేళలోపసుపు కుంకుమలతో పచ్చని బోనాలతో అమ్మవారికి నైవేద్యము భక్తి శ్రద్ధలతో ఆడపడుచులందరు ఆనందముతో కదలిడప్పు చప్పుళ్ల నడుమ దేవతలను కొలిచిఊరంతా ఒకటిగాకలిసి మెలసి నడిచి గ్రామ శాంతి కోరుతూ బోనమెత్తి నడిచిపాడి పంటలతో పల్లె కళకళలాడాలనిరోగాలు రొష్టులు దరిచేరకుండాలనిఅమ్మవారి దీవెనలే గ్రామానికి రక్ష అని భక్తులు మొక్కుకున్నారు.మనసారా అమ్మకు నమస్కరించారు.ఈ సందర్భంగామండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతోనే మన గ్రామం సుభిక్షంగా ఉండాలని . ప్రతి ఏటా మన ఆచార సంప్రదాయాల ప్రకారం బోనాలు తీసి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నాం.గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి, గ్రామం పాడిపంటలతో ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది అని ఈ బోనాల పండుగకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక

**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 5 (మీడియా టుడే ):**
ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నర్సంపేట మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 12 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. అవార్డులను అందుకున్న వారిలో పి. అర్పిత, ఎస్. వాణి, జి. బుచ్చిరాములు, ఎన్. సదానందం, ఎం. అర్చన, ఏ. రమేష్, ఎల్. కల్పన, బి. శోభన్ కుమార్, అనిరుద్ యాదవ్, కె. రత్నమాల, బిక్షం, ఎండి. ఇషాక్ లు ఉన్నారు. తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ఎండి ఇషాక్ మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకులు అని అన్నారు. ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.




## హామీలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం

**విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలి**

**నల్లమోతు భాస్కర్ రావు**




మిర్యాలగూడ సెప్టెంబర్ 5
మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి
బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో భారీ బైక్ ర్యాలీమిర్యాలగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన నాయకత్వంలో మిర్యాలగూడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థులు, యువతతో సమావేశం నిర్వహించిన అనంతరం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రౌండ్ వరకు సాగిన ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీలను తక్షణమే నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎండి. యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎండి. ఇలియాస్ ఖాన్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, ఎండి. మగ్దుంపాషా, ఎండి. మాజీద్, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, యర్రమళ్ళ దినేష్, పీక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తో చలగాటం వద్దు బి ఆర్ ఎస్ వి,బి ఆర్ ఎస్ వై



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 05:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట పట్టణంలో సుభాష్ సెంటర్ వద్ద బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్ మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ కాలయాపన చేస్తుందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు మరియు యూత్ డిక్లరేషన్ పేరిట యువతను మోసం చేసినందుకు,జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా విద్యార్థులను యువతను మోసం చేస్తున్నందుకు,స్కాలర్షిప్ లు విడుదల చేయాలని, జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.బి ఆర్ ఎస్ వై ఆధ్వర్యంలో భారీ నిరసన వ్యక్తం చేసారు.

# తాజ్ పూర్ ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే,సెప్టెంబరు05/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ డా, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులను తాజ్ పూర్ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యులు అదేవిదంగా విద్యార్థినీ విద్యార్థులు పూల మాలలు శాలువాలతో సగౌరవంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ భారత మొదటి ఉపరాష్ట్రపతి, ద్వితీయ రాష్ట్రపతిగా పనిచేసిన గురువులు డా, సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే ఈ రోజును ఉద్దేశించి మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ ను అలవర్చి, జీవితాన్ని మలిచేది గురువులు అని,ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే ఆధారమైన దారం గురువు అని,తల్లిదండ్రులు జన్మనిస్తే సరైన జీవితాన్ని ఇచ్చేది మాత్రం గురువులేనని, మీరంతా గురువుల పట్ల గౌరవంతో మెలుగుతూ విద్యనభ్యశించాలని,మన ఎదుగుదలనే గురుదక్షణగా భావించే గురువులందరికి మరొక్క సారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా,ర్యాకల శ్రీనివాస్ ,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ పీజీ కళాశాలలో గ్రాడ్యుయేట్టు బిజినెస్ లీడర్" వర్క్ షాప్

**మీడియా టుడే,సెప్టెంబరు 05 /ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ పీజీ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు "థింక్ లైక్ ఏ సీఈఓ ఫ్రమ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ టు బిజినెస్ లీడర్" వర్క్ షాప్ ను ఘనంగా నిర్వహించారు .ఈ వర్క్ షాప్ లో ఎంబీఏ విద్యార్థులలో వ్యాపార దృక్పథం, నాయకత్వ లక్షణాలు ,వ్యూహాత్మక ఆలోచన విధానం ,నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన జేఎన్టీయూ ఎంబీఏ ప్రొఫెసర్ సంతోషి పవర్ పేర్కొన్నారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో సీఈఓ ఎలా ఆలోచించాలి, ప్రపంచ స్థాయి నాయకులుగా ఎలా ఎదగాలి, నూతన వ్యాపార ప్రక్రియలను, డిజిటల్ టెక్నాలజీ,ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మరియు నిర్వహణ గురించి కళాశాల చైర్మన్ ప్రభాకర్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొన్ని ప్రసంగాలు ,సంస్కృతిక కార్యక్రమాలు మరియు వివిధ వినోద కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయుల పట్ల తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్లు సోమ చందు,పి గోవర్ధన్ రెడ్డి, యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత,యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్,ఏవో పి సునీత,హెచ్వోడి జి సురేష్, ఉపాధ్యాయ బృందం వి రాధ, వి యమునా, సంపత్ కుమార్ ,పీ .లతా,ఖలీల్




పాషా,సబియా,ముస్తఫా,వాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యవ్వన ప్రాయంలోనే భౌతికంగా దూరమవడం బాధాకరం

**,కుటుంబానికి, విప్లవోద్యమానికి తీరని లోటు**

**కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ ప్రథమ వర్ధంతి సభలో, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్**



**మీడియా టుడే, సెప్టెంబరు05/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యవ్వన ప్రాయంలోనే కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ అనే నవయువకుడు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని, చూస్తుండగానే అమరుడయ్యి సంవత్సరం కావడంతో కుటుంబంతో పాటు, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ శ్రేణులు,గ్రామ ప్రజలు కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ ని స్మరించుకున్నారని, ఏనుగుల ఉదయ్ లేని లోటు నిరంతరం గుర్తుకు వస్తుందని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. శనివారం నాడు యాదగిరిగుట్ట మండలం కమటం గూడెంలో కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగృహంలో ఉదయ్ మాతృ మూర్తి ఏనుగుల నర్సమ్మ, ఇద్దరు కూతుర్లు జ్యోతి,ఉమా, అల్లుళ్ళు మల్లిఖార్జున్, శ్రీనివాస్, సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యకర్తలు, నాయకులు ఉదయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ,కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ ప్రైవేట్ విద్యాసంస్థలలో చిన్న ఉద్యోగం చేస్తూ,తల్లి,భార్య,ఇద్దరు ఆడ పిల్లలను పోసించుకుంటున్న ఒక మంచి వాతావరణంలో ప్రాథమికంగా అనారోగ్యానికి గురయ్యారని హాస్పిటల్ లో మృతి చెందడంతో ఉదయ్ కుటుంబం అనేక ఇబ్బందులకు బెట్టబడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ ఉదయ్ తండ్రి అయినట్టి ఏనుగుల మోహనన్న కూడా 2015 లోనే అమరత్వం పొందడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ముందున్న వ్యవస్థలో ఎలాంటి వాళ్ళనైనా ముఖ్యంగా,యువతను అమాంతం చెడు అలవాట్లకు, చెడు సంస్కృతికి, బానిస అలవాట్లకు గురిచేస్తుందని, మనిషిని మనిషి గౌరవించలేని ముఖ్యంగా మహిళలను, విద్యార్థినీలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న ఈ సమయంలో,సమాజానికి ఏమాత్రం కూడా ఉపయోగపడని విధంగా తయారవుతున్న పరిస్థితులలో కూడా కామ్రేడ్ ఏనుగుల ఉదయ్ ఎలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ విప్లవ బావాలను అలవర్చుకున్నాడని గుర్తు చేశారు. కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్న పాలకులు ప్రజలను వదిలేసి పూర్తిగా బడా కార్పోరేట్ సంస్థలకు, సామ్రాజ్యవాద శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, జిల్లా నాయకులు బర్మ బాబు, ఎలగందుల సిద్దులు, స్థానిక నాయకులు ఏనుగుల ఎల్లయ్య, తాడెం పాండు,ప్రజా సంఘాల నాయకులు ఇంజ శ్రీను,గడ్డం మంకయ్య, గడ్డం యాదగిరి, పాకాల నరేష్, మేకల వెంకటేష్,సుంచు రాములు,ఏనుగుల సత్యలక్ష్మి, ఏనుగుల రాములమ్మ, కందుకూరు అండాలు,మిట్ట మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# భద్రత గాలికి.. కార్మికుల ప్రాణాలు పణంగా!

**- హబ్సిగూడలో రద్దీ రహదారిపైనే పారిశుద్ధ్య పనులు -- ఉప్పల్--సికింద్రాబాద్ మార్గంలో వాహనాల మధ్యే విధులు**

**హెచ్చరిక బోర్డులు లేవు.. రక్షణ కంచెలు కనిపించవు - కార్మికులకే కాదు.. వాహనదారులకూ పొంచి ఉన్న ప్రమాదం**

**ప్రమాదం జరిగే వరకు అధికారుల కళ్లు తెరుచుకోవా?**









మేడ్చల్ జిల్లా బ్యూరో సురేష్

ఇడపాక, హబ్సిగూడ, సెప్టెంబర్ 05(మీడియా టుడే ): నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు రోడ్లపై నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నప్పటికీ.. రద్దీ రహదారులపై కనిపిస్తున్న కొన్ని దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్మికుల భద్రతతో పాటు అదే సమయంలో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు, పాదచారుల భద్రతపైనా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**హబ్సిగూడలో నడిరోడ్డుపైనే పనులు**

ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ మెట్రో స్టేషన్ పరిధిలో ఉప్పల్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై పారిశుద్ధ్య పనులు చేపడుతున్న దృశ్యాలు స్థానికుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రద్దీగా ఉండే ఈ మార్గంలో కార్లు, ద్విచక్ర వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తుండగా.. రహదారి పక్కనే మహిళా పారిశుద్ధ్య కార్మికురాలు వంగి పనిచేస్తుండటం కనిపించింది. సమీపంలో మరో కార్మికుడు చేతిబండితో విధులు నిర్వహిస్తున్నాడు .వాహనాలకు అతి సమీపంలో కార్మికులు పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పినా.. పరిస్థితి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. దీంతో 'పారిశుద్ధ్య పనులు అవసరమే.. కానీ కార్మికుల ప్రాణాలకు రక్షణ లేదా?' అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**కార్మికుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ?**

రహదారులపై పనిచేసే కార్మికులకు వాహనదారులకు స్పష్టంగా కనిపించే భద్రతా దుస్తులు, చేతి తొడుగులు తదితర రక్షణ పరికరాలు అందించడంతో పాటు.. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని ముందుగానే గుర్తించేలా హెచ్చరిక సూచికలు, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే హబ్సిగూడలో కనిపించిన దృశ్యాల్లో ఇలాంటి ముందస్తు భద్రతా ఏర్పాట్లు స్పష్టంగా కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పనులు పూర్తిచేయడంపై చూపుతున్న శ్రద్ధలో కొంతైనా.. పనులు చేస్తున్న వారి ప్రాణాలను కాపాడటంపై చూపాలని స్థానికులు కోరుతున్నారు.

**వాహనదారులకూ తప్పని ఇబ్బందులు**

రహదారిపై పారిశుద్ధ్య పనులు జరుగుతున్నప్పుడు వాహనదారులకు ముందస్తు సమాచారం లేకపోతే ఒక్కసారిగా వేగం తగ్గించడం, పక్కకు మళ్లడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ఇలాంటి పనులు చేపడితే కార్మికులతో పాటు వాహనదారులు, పాదచారులకూ ప్రమాదం పొంచి ఉంటుంది. కార్మికుల భద్రతను కాపాడటంతో పాటు.. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా పనులను సమన్వయంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు.

**రద్దీ వేళల్లోనే ఎందుకు?**

ఉప్పల్--సికింద్రాబాద్ మార్గం నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఇలాంటి ప్రధాన రహదారులపై సాధ్యమైనంత వరకు రద్దీ తక్కువగా ఉండే సమయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలి. అత్యవసర పరిస్థితుల్లో రద్దీ సమయంలోనే పనులు చేపట్టాల్సి వస్తే.. ముందస్తుగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రక్షణ కంచెలు పెట్టడం, అవసరమైతే ట్రాఫిక్ సిబ్బంది సహకారం తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలి. అలా చేస్తే కార్మికులకే కాకుండా వాహనదారులకు కూడా భద్రత పెరుగుతుంది.

**ప్రజల కోసం పనిచేసే వారికి భద్రత కల్పించరా?**

నగర పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకం. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు వారు రహదారులపై పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారు. అలాంటి కార్మికులను కేవలం పనులు పూర్తి చేసే సిబ్బందిగా కాకుండా.. వారి ప్రాణాలకు కూడా విలువ ఉందనే దృష్టితో అధికారులు వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఒకవైపు పరిశుభ్రమైన నగరం కావాలని ప్రజలు కోరుకుంటుంటే.. మరోవైపు ఆ పరిశుభ్రత కోసం పనిచేసే కార్మికులే ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహించాల్సి రావడం బాధాకరమని స్థానికులు అంటున్నారు.

**ప్రమాదం జరిగాక స్పందిస్తారా?**

ప్రమాదం జరిగిన తర్వాత పరిహారం, విచారణ, చర్యల కంటే.. ప్రమాదం జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే అధికారుల అసలు బాధ్యత. రద్దీ రహదారులపై పారిశుద్ధ్య పనులు జరుగుతున్న ప్రాంతాలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. హబ్సిగూడ మెట్రో స్టేషన్ పరిధిలో ఉప్పల్--సికింద్రాబాద్ ప్రధాన రహదారిపై కనిపించిన పరిస్థితుల నేపథ్యంలోనైనా అధికారులు వెంటనే స్పందించి.. కార్మికులకు అవసరమైన రక్షణ పరికరాలు, హెచ్చరిక సూచికలు, రక్షణ కంచెలు, తగిన పని సమయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల కోసం పనిచేసే కార్మికుల ప్రాణాలు కూడా ప్రజల ప్రాణాలంతే విలువైనవే. పరిశుభ్రత పేరుతో భద్రతను పక్కన పెట్టకుండా.. 'పని కూడా జరగాలి, ప్రాణాలూ కాపాడాలి' అనే విధానంతో అధికారులు ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది.

# తప్పుడు ప్రచారాలు చేసే వారిని తరిమికొట్టాలి

**బీఆర్ఎస్ ఆందోళనలు ఆక్షేపణీయం**

**రసమయి భూకబ్జాపై ఆందోళన -ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 05 :**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేసే వారిని తరిమికొట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ తిమ్మాపూర్, గన్నేరువరం మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలతోపాటు స్మార్ట్ రేషన్ కార్డులు, ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేయలేని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లోనే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనపై గగ్గోలు పెడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మానకొండూర్ నియోజకవర్గంలో మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాల్లో ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. కనీసం రేషన్ కార్డులు ఇప్పించడం చేతగాని రసమయి కాంగ్రెస్ పాలనపై రాగాలు తీస్తున్నాడని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమలు చేయలేని హామీలెన్నో ఉన్నాయని, ఇంటికో ఉద్యోగం ఉత్తమాటని, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందించలేదని, నిరుద్యోగ భృతి చెల్లించలేదని,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. ఇవేమీ అమలు చేయనోళ్లు నిరసనలకు దిగడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. మెడికల్ కాలేజీ రసమయికి రాసిస్తాతనపై తరచూ తప్పుడు ఆరోపణలు చేయడం రసమయికి పరిపాటిగా మారిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. 350 కోట్లతో మెడికల్ కాలేజీ నడుపుతున్నట్టుగా తనపై రసమయి ఆరోపణ చేశారని, నిజమని నిరూపిస్తే ఆ మెడికల్ కాలేజీని అతనికే రాసిస్తానని కవ్వంపల్లి ప్రకటించారు. నీతులు వల్లించే రసమయి ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న ఆస్తులకు మించిన ఆస్తులను కూడబెట్టడం వెనుక అవినీతి లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అటవీశాఖకు చెందిన 5 ఎకరాలను అక్రమంగా ఆక్రమించుకొని కోళ్ల ఫారం కట్టుకున్న రసమయి నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కోళ్ల ఫారం కోసం కబ్జా చేసిన 5 ఎకరాలను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలనే డిమాండ్ తో త్వరలో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గుడిసెవాసులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీతోపాటు తిమ్మాపూర్ ఎంపీడీవో ఎన్.రాజీవ్ మల్హోత్ర, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, గన్నేరువరం ఎంపీవో వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అసోద శ్రీనివాస్, పెరుక రవీందర్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, చింతిరెడ్డి సంపత్ రెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేశ్, రాములు యాదవ్, గుంటి మల్లేశం, పోతుగంటి శ్రీనివాస్, ఎలుక రాజు, మాచర్ల అంజయ్య, మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, ముడికె అజయ్, ప్రశాంత్. పరిపూర్ణచారి, అంజిరెడ్డి,అనిల్, తొర్తి అరవింద్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంత ఎదిగినా గురువును మరువని శిష్యుడు

**ఎమ్మెల్యే పాయం -- ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకం.**



**మణుగూరు ,సెప్టెంబర్ 5(మీడియా టుడే):**

ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును మరువకుండా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురుభక్తిని చాటుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందిస్తున్నారని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యతో పాటు సృజనాత్మకత, క్రమశిక్షణ, సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని పాయం సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు. చిన్ననాటి గురువుకు పాదాభివందనం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పినపాక మండల కేంద్రంలో నివాసం ఉంటున్న తన చిన్ననాటి గురువు, హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎల్లాప్రగడ రామ్మూర్తిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి కలుసుకున్నారు. గురువును ఆత్మీయంగా పలకరించి పూలబొకే అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం గురువు పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. తన శిష్యుడు ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ తనను గుర్తు చేసుకుని స్వయంగా ఇంటికి వచ్చి సత్కరించడం పట్ల రామ్మూర్తి భావోద్వేగానికి గురయ్యారు. గురు-శిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ కలయిక నిదర్శనంగా నిలిచింది. ఎంత ఉన్నత స్థానానికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును గౌరవించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తీరును స్థానికులు, విద్యాభిమానులు ప్రశంసించారు. నేటి తరం విద్యార్థులకు ఇది ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు

## గురువును ఘనంగా సత్కరించిన శిష్యులు



**మీడియా టుడే,సెప్టెంబరు5/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 2001–2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ నాటి గురువు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ పటేల్ సుధాకర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.రెండు దశాబ్దాల అనంతరం గురు--శిష్యులు ఒకచోట చేరి ఆత్మీయంగా కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, జీవితంపై అవగాహన కల్పించి తమ భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేశారని గుర్తు చేసుకున్నారు. గురువు పట్ల తమకున్న గౌరవం, కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు."గురువు నేర్పిన పాఠాలు జీవితాంతం మన వెంట ఉంటాయి" అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల పంతం కృష్ణ, చింతకింది శివకిరణ్, ఎండీ హకమ్, తునికి హరి ప్రసాద్, శివ,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ తల్లి లక్ష్మి ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ రమణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట నాయకులు కార్తీక్, పురుషోత్తం, తురగ శ్రీధర్ రెడ్డి, కొయ్యేడి మహిపాల్, బత్తిని భూమయ్య, బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, రాకేష్ నాయక్, కడకుంట్ల నరేష్, మహేష్, మంజూర్, సంతోష్, గంగారెడ్డి తదితరులున్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
రాయికల్ పట్టణంలో 11 కేవీ విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు కార్యక్రమం కారణంగా ఆదివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పట్టణ వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తిరుపతి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతికి వికారాబాద్ కొడంగల్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రానా, కళాశాల విద్య కమిషనర్ దేవసేనలు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. ఎస్ఆర్ఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పడాల తిరుపతి.....బోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శకత్వం, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక సేవ తదితర రంగాల్లో ఆయన అందించిన విశేష సేవలను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఘం గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి స్వయంగా కొడంగల్ లో ఏర్పాటు చేసిన ప్రధానోత్సవం వేడుకలలో పాల్గొని తిరుపతిని అభినందించారు. ఈ సందర్భంగా బోటనీ విభాగాధిపతి, కళాశాల సిఓఈ ప్రొఫెసర్ తిరుకొవెల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, రాయికల్ ఎంఈఓ శ్రీపతి రాఘవులు, విద్యావేత్తలు కుంభాల శ్రీనివాస రెడ్డి, పొన్నం రమేష్, ఎద్దశీడి రమేష్, కొల్లూరు రాజేందర్, మహేశ్వర శర్మ, ముఖ్య శేఖర్, బాల శేఖర్, మోర హనుమాన్లు, గుట్ట సత్యనారాయణ, నందెల్లి మదన్మోహన్రావు, నాగమల్ల నాగభూషణం, ఆనందరావు, కట్కశీ రవి, తురగ శ్రీధర్, కూనారపు భూమేష్ , ధర్మపురి పలువురు అభినందించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
అర్హులందరికీ ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామానికి చెందిన రమావత్ లత మోతిలాల్.... కట్కాపూర్ గ్రామానికి చెందిన మాదం అఖిల రాజకుమార్ ల ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటిపెల్లి గంగారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, గుగులోత్ తిరుపతి, అంజద్, మోర హన్మండ్లు, రవీందర్రావు, కోల శ్రీనివాస్, బాపన్న, ముజాహిద్, వెంకటేష్, మహేష్, రమేష్ నాయక్, తిరుపతి నాయక్, ప్రసాద్ నాయక్, సంతోష్ నాయక్ మల్లేశం చంద్రశేఖర్ సాయిరాజ్ మల్లేష్ తలారి రాజేష్ వెంకటేష్ కృష్ణమూర్తి మీనుగు అంజన్న ఆంజనేయులు మరియు దీపక్ రెడ్డి తిరుపతి రెడ్డి సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల క్రితమే సంగారెడ్డి బైపాస్‌కు బీటీ రోడ్డు వేశా

### ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ.18 కోట్లు తెచ్చా

### నేను సంగారెడ్డి ఊరోన్ని.. అభివృద్ధి ఎలా చేయాలో నాకు తెలుసు: జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 5.**
30 ఏళ్ల క్రితం సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడే రూ.80 లక్షలతో బైపాస్ బీటీ రోడ్డు వేయించాను. ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ.18 కోట్లు తీసుకొచ్చి అదే బైపాస్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నా. నేను సంగారెడ్డి ఊరోన్ని.. ఈ పట్టణాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో నాకు తెలుసు" అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి పనులపై ఆయన మాట్లాడుతూ.. 1995లో సంగారెడ్డి ప్రజలు తనను నేరుగా మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నుకున్నారని గుర్తుచేశారు. ఆ సమయంలో మున్సిపాలిటీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండేదని, ఉద్యోగులకు ఆరు, ఏడు నెలలకు ఒకసారి జీతాలు వచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కేంద్ర పథకాల ద్వారా నిధులు వస్తేనే అభివృద్ధి పనులు చేపట్టే పరిస్థితి ఉండేదని తెలిపారు.రూ.80 లక్షలతో బైపాస్ రోడ్డు,అప్పట్లో ఐబీ గెస్ట్‌హౌస్ నుంచి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ ప్రాంతమంతా ఖాళీగా ఉండేది. 80 అడుగుల రహదారి ఉన్నా.. వర్షాలు పడితే రోడ్డు మొత్తం జారిపోయేది. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉండేది. బర్మా కాలనీ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా సరైన రహదారి సౌకర్యం లేదు. దీంతో ఈ రోడ్డును బీటీ, ఫార్మేషన్ చేయాలని అధికారులతో మాట్లాడా అని జగ్గారెడ్డి వివరించారు.అప్పట్లో మున్సిపాలిటీకి రూ.కోటి గ్రాంటు వచ్చిందని, అందులో రూ.20 లక్షలను కౌన్సిలర్ల సూచనల మేరకు ఇతర పనులకు కేటాయించి, మిగిలిన రూ.80 లక్షలను బైపాస్ రోడ్డు కోసం ఖర్చు చేయాలని నిర్ణయించామని చెప్పారు. అందరినీ ఒప్పించి రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.నేను 30 ఏళ్ల క్రితం వేయించిన బీటీ రోడ్డు కారణంగానే బైపాస్ చుట్టూ కొత్త కాలనీలు ఏర్పడ్డాయి. దాదాపు 30 ఏళ్ల పాటు పెద్దగా డ్యామేజీ లేకుండా ప్రజలకు ఈ రోడ్డు ఉపయోగపడింది అని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బైపాస్ రోడ్డును అభివృద్ధి చేయలేకపోయారని జగ్గారెడ్డి విమర్శించారు. తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి బైపాస్ రోడ్డు అభివృద్ధికి అనుమతి కోరగా.. వెంటనే సీఎం అంగీకరించారని తెలిపారు. రూ.18 కోట్ల నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించామని చెప్పారు.రోడ్డు పనులు ఆలస్యం అవుతున్నాయని కొందరు అక్కడక్కడా మాట్లాడుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. రోడ్డు పనులు జరగడం లేదని నెగెటివ్ ఆలోచనలతో గుంతల వద్ద నిలబడి ఫొటోలు దిగుతున్నారు. ఒక రోడ్డు వేయాలంటే ఎంత కష్టమో ఆలోచించాలి అని అన్నారు.చెట్లకు ఇబ్బంది కలగకుండా, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా, వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు విస్తరణ చేపట్టడం అంత సులభం కాదన్నారు. రోడ్డు వెడల్పు విషయంలో కొన్ని ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, అందువల్ల కొంత జాప్యం జరుగుతుందని చెప్పారు.రూ.18 కోట్లు తీసుకొచ్చి బైపాస్ రోడ్డు అభివృద్ధి చేయడం జగ్గారెడ్డితోనే సాధ్యమైంది. ఇది ఎన్నికల కోసం చేస్తున్న పని కాదు. సంగారెడ్డి అభివృద్ధి కోసమే చేస్తున్నాం. ఏమీ చేయకుండా ఉంటే చర్చే ఉండదు. నేను ఈ ఊరి వాడిని కాబట్టే ఏదో చేయాలనే తపన ఉంటుంది" అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.రోడ్డు నాణ్యతపై కొందరు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఈ అంశంపై కలెక్టర్‌తో కూడా మాట్లాడినట్లు తెలిపారు.సదాశివపేట అభివృద్ధిపైనా ప్రస్తావన,తాను సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో సంగారెడ్డిలో రోడ్డు వేయించానని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సదాశివపేటలో కందకం రోడ్డును కూడా నిర్మించానని జగ్గారెడ్డి తెలిపారు.నేను సదాశివపేటకు చెందిన వ్యక్తిని కాకపోయినా.. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అక్కడి పేదలకు సిద్ధాపూర్‌లో 5 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించా. వారికి పొజిషన్ కూడా ఇప్పించా. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ఐదు వేల మందిని హరీష్‌రావు తరిమేశారు అని ఆరోపించారు. సిద్ధాపూర్‌లోని భూములను వివిధ శాఖలకు కేటాయించారని, సుమారు 100 ఎకరాలను హరీష్‌రావు వివిధ శాఖలకు ఇచ్చారని జగ్గారెడ్డి ఆరోపించారు.నెగెటివ్ ఆలోచనలు మానుకోవాలిజగ్గారెడ్డి వేసిన రోడ్డు మీదనే అన్ని పార్టీల వాళ్లు నడుస్తున్నారు. పైగా మమ్మల్ని విమర్శిస్తున్నారు. సంగారెడ్డి అభివృద్ధి కావొద్దని కొందరు ఆరాటపడుతున్నారు. నెగెటివ్ ఆలోచనలు తీసేయాలి అని ఆయన సూచించారు.దేశం కోసం జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగం చేశారని, వారి విగ్రహాలు ఏర్పాటు చేస్తే ఎవరికీ నష్టం లేదన్నారు. అభివృద్ధి పనులను రాజకీయ కోణంలో చూడకుండా పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని జగ్గారెడ్డి కోరారు.

# గురువు జ్ఞానానికి మార్గదర్శి సమాజ నిర్మాణానికి శిల్పి







**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
గురువు జ్ఞానానికి మార్గదర్శి సమాజ నిర్మాణానికి శిల్పి అని పలువురు అన్నారు. రాయికల్ పట్టణంతో పాటు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఈఓ రాఘవులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గాజంగి రాజేశం, బెజ్జంకి హరికృష్ణలను.... ఆలూరులో ఉత్తమ ఉపాధ్యాయ మండల వ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శనివారం పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణంలోని కృష్ణవేణి, విశ్వశాంతి, మైతా పూర్ పాఠశాల్లో ఉపాధ్యా యులను సన్మానించారు. అవార్డు గ్రహీత లక్ష్మయ్యను.... రామారావుపల్లెలో ఇటీవల అంగన్వాడి టీచర్ గా పదవి విరమణ చేసిన శ్రీమతిని.... కుమ్మరిపల్లిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువాతో ఉపాధ్యా యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దేది గురువులేనని, ప్రతి ఒక్కరు గురువులను గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ గంగాధర్, వేణు గోపాల్ రావు, మోర హన్మండ్లు, వాసం ప్రసాద్, శ్రీనివాస్, మురళి, బొప్పారపు మానస, గుమ్మడి సంతోష్, దేవలక్ష్మి, నల్లాల స్వామి, మొక్కొండ రాంరెడ్డి, తలారి నాగమణి రాజేష్, ముక్కాల మోహన్ రెడ్డి, రాపర్తి నర్సయ్య, రాజేందర్, నాగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాటా సహకారంతో స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం

**జగిత్యాల-మీడియా టుడే-సెప్టెంబర్ 5:**
బతుకుదెరువు కోసం, కుటుంబాన్ని పోషించాలనే ఆశతో సుమారు తొమ్మిది సంవత్సరాల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లిన గడ్డం మోహన్ బతుకు పోరాటంలో ఓడి విగతజీవిగా స్వగ్రామానికి తిరిగి రావడం పలువురిని కదిలించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన గడ్డం మోహన్ రియాద్ లో రోజువారీ పనికి వెళ్లి అకస్మాత్తుగా అస్వస్థతకు గురిగురికాగా తోటి కార్మికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం బ్రెయిన్ సర్జరీ అవసరమని నిర్ధారించి శస్త్రచికిత్స చేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సహాయం కోసం సాటా రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ ను సంప్రదించగా... అతని ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అప్పటి నుంచి శ్రీనివాస్ తన టీమ్ సభ్యులు ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, సింగు నరేష్ కుమార్, ముదిగొండ శంకర్, నూరుద్దీన్, లోకేష్ లతో కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మోహన్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆగస్టు 23న మృతి చెందారు. అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి శ్రీనివాస్, ఆయన టీమ్ సభ్యులు అవసరమైన అన్ని ప్రక్రియలను సమన్వయం చేసి మోహన్ భౌతికకాయాన్ని శనివారం స్వగ్రామానికి పంపించారు. మృతదేహం స్వగ్రామం వచ్చేందుకు కృషి చేసిన మచ్చ శ్రీనివాస్ కు, సాటా సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## విద్యా వికాస్ కళాశాలలో చెస్ క్రీడాకారులకు నగదు పురస్కారాలు



**మీడియా టుడే: బోధన్ (సెప్టెంబర్ 5) నిజామాబాద్ జిల్లా:**
జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరి చిన చెస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ విద్యా వికాస్ కళాశాల ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. అండర్-17 జిల్లా ఛాంపియన్ బి. రిష్విక్, అండర్-13 జిల్లా ఛాంపియన్ గౌరంగ అశోక్లకు నగదు బహుమతులు అందించి అభినందించారు. బి. రిష్విక్ విద్యా వికాస్ కళాశాల విద్యార్థి కావడంతో కళాశాల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వై. శ్రీనివాస్ సర్ రిష్విక్‌కు నగదు పురస్కారం అందజేశారు. అలాగే ప్రముఖ చెస్ కోచ్ సాయిబాబా సామలను కూడా నగదు పురస్కారంతో సత్కరించారు. సాయిబాబా సామల విద్యా వికాస్ కళాశాల పూర్వ విద్యార్థి కావడం విశేషం. యువ చెస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యానికి, వై. శ్రీనివాస్ సర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత ప్రతిభ కనబరిచేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఉప్పల్‌లో నిర్వాహకులతో పోలీసుల సమన్వయ సమావేశం



**ఉప్పల్, సెప్టెంబర్ 5 (మీడియా టుడే ప్రతినిధి)**
: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. శనివారం ఉప్పల్‌లోని కేకేఆర్ గార్డెన్స్‌లో ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా, ఐఏఎస్, అదనపు డీసీపీ వెంకటరమణ, ఉప్పల్ డివిజన్ ఏసీపీ వెంకట్ రెడ్డి, మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్, ఉప్పల్ జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, వివిధ శాఖల డీఈలు, ఏడీఈలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు హాజరయ్యారు.సమావేశంలో గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై అధికారులు నిర్వాహకులతో చర్చించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. ఉత్సవ నిర్వాహకులు పలు సూచనలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ప్రజలు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులు సూచించారు.